


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :05 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 08 - సెప్టెంబర్- 2025

# సూపర్ సిక్స్-సూపర్ హిట్....

## ఈ నెల 10న అనంతపురంలో కూటమి పార్టీల భారీ సభ

- అనంతపురంలో ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి బహిరంగ సభ
- ఈ నెల 10న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో కార్యక్రమం
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 15 నెలల పాలన విజయాలను ప్రజలకు వివరించేలా ఏర్పాట్లు
- అధికారంలోకి వచ్చాక మూడు పార్టీల మొదటి ఉమ్మడి సభ
- రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న కూటమి శ్రేణులు



మిగతాది 2లో

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు తొలిసారిగా ఉమ్మడి బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఎన్నికల హామీ అయిన 'సూపర్ సిక్స్' పథకాల అమలు విజయవంతం కావడంతో, ఈ విజయాన్ని ప్రజలతో పంచుకునేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ సభకు అనంతపురం వేదిక కానుంది. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్‌లో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో ఈ సభను నిర్వహించనున్నారు. 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 నెలల తర్వాత కూటమిలోని మూడు పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలి ఉమ్మడి సభ

## రాష్ట్రపతికి ప్రధాని బ్రీఫింగ్
## మోదీ పాటిస్తున్న సంప్రదాయం..

- ★ విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని మోదీ భేటీ
- ★ ప్రతి పర్యటన తర్వాత రాష్ట్రపతికి వివరించడం మోదీకి అలవాటు
- ★ మోదీ తీరును రాజీవ్ గాంధీతో పోల్చిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి
- ★ నాటి రాష్ట్రపతి జైల్ సింగ్‌ను రాజీవ్ అవమానించారని ఆరోపణ
- ★ ఆ తర్వాతే రాజీవ్ ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయిందని గురుమూర్తి వ్యాఖ్య
- ★ రాజ్యాంగ వ్యవస్థల పట్ల మోదీ గౌరవాన్ని ఇది చూపిస్తోందని విశ్లేషకుల అభిప్రాయం



ఢిల్లి : దేశ ప్రధాని ఒక ముఖ్యమైన విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత, ఆ వివరాలను రాష్ట్రపతికి తెలియజేయడం అనేది ఒక గౌరవప్రదమైన సంప్రదాయం. అయితే, ఈ చిన్న ప్రోటోకాల్‌ను పాటించడం, విస్మరించడం మధ్య దేశ రాజకీయాలపై ఎంతటి ప్రభావం ఉంటుందో చరిత్ర స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంప్రదాయాన్ని నిబద్ధతతో పాటిస్తుండగా, ఇదే విషయాన్ని విస్మరించి నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త, తుగ్లక్ పత్రిక సంపాదకులు ఎస్. గురుమూర్తి గుర్తుచేశారు. శనివారం చైనా, జపాన్ పర్యటనల నుంచి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ద్రౌపదీ ముర్ముతో

## బిహార్ అంతర్గత కలహాలపై
## బీజేపీ ఫోకస్

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘ చర్చ
- ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది."



2

ఢిల్లి : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బిహార్‌లో బీజేపీ అంతర్గత కలహాలను చక్కదిద్దడంపై దృష్టి సారించింది. ఆ తర్వాతే మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని యోచిస్తోంది. దీర్ఘకాలంగా జేడీయూ నేత నీతీశ్ కుమార్? ముఖ్యమంత్రిగా ఉండటంతో రాష్ట్రంలో సహజంగా నెలకొన్న వ్యతిరేకత కూడా కమలం పార్టీకి ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే గత వారం దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అంతర్గత కుమ్ములాటలు ముగించడానికి ఆయన సూచనలు చేశారు. "పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు ఉన్నాయి. గతంలో ఉన్నా ఎన్నికల ముందు అవి సర్దుకుపోయేవి. మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోదీ బతికి ఉన్నప్పుడు ఎన్నికల వేళ ఆయన మాటను అందరూ ఆమోదించేవారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది." అని ఓ సీనియర్ నాయకుడు అమిత్‌షాకు ఫిర్యాదు చేశారు.

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు
### రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్



2

- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

## బీఆర్ఎస్ పై రూటు మార్చిన బీజేపీ
## మోదీ మార్క్ స్కెచ్..!!

- దసరా నుంచి తెలంగాణ కేంద్రంగా కొత్త స్కెచ్ అమలుకు బీజేపీ నాయకత్వం సమాయత్తం అవుతోంది.
- తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది.



హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్ లో పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ - బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి. తమ బలం మరింత గా పెంచుకునేందుకు ఇదే సరైన సమయంగా కమలం పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. పార్టీలో ఇతర పార్టీల కీలక నేతల చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పార్టీ నేతలకు ఢిల్లీ నుంచి దిశా నిర్దేశం అందుతోంది. దసరా నుంచి తెలంగాణ కేంద్రంగా కొత్త స్కెచ్ అమలుకు బీజేపీ నాయకత్వం సమాయత్తం అవుతోంది. మిగతా..2లో

## జీఎస్‌టీ తగ్గింపు నేపథ్యంలో వైరల్ అవుతున్న పుకార్లు..
### జీఎస్‌టీపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

- సెప్టెంబర్ 22 నుంచి కొత్త ప్రయోజనాలని వైరల్ మెసేజ్
- ఆ వార్తల్లో నిజం లేదన్న కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు
- వినియోగించుకోని సెస్ క్రెడిట్, ఐటీసీపై వదంతులు
- అధికారిక ప్రకటనలనే నమ్మాలని ప్రజలకు సూచన




గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్‌టీ)కు సంబంధించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక సందేశంపై కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) తీవ్రంగా స్పందించింది. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్‌టీ కింద కొన్ని కొత్త పరివర్తన ప్రయోజనాలు అమల్లోకి రానున్నాయంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేదని ఆదివారం స్పష్టం చేసింది. మిగతా..2లో

## ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

- అమెరికా ఔట్‌సోర్సింగ్‌పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన
- రంగంలోకి దిగిన కేంద్రం.. విదేశీ కంపెనీలతో, ప్రభుత్వాలతో చర్చలు
- ఐటీ ఉద్యోగాలను కాపాడతామని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ భరోసా
- సేవలపైనే కాకుండా, దేశీయ తయారీ రంగంపైనా ప్రభుత్వం దృష్టి
- ఈ ఏడాది ఐటీ రంగంలో మంచి వృద్ధి ఉంటుందన్న నాస్కామ్ అంచనా
- కొత్తగా లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని నివేదిక వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు మిగతా..2లో

## స్థానిక సమరమే లక్ష్యం..

- 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునే వ్యూహం
- లక్ష మందికి పైగా జనసమీకరణకు పార్టీ ప్రణాళిక
- గతంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే సభ నిర్వహణ




2

హైదరాబాద్ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆంధ్రప్రదేశ్‌కోయంబత్తూరు
## పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ

- కోయంబత్తూరులో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
- స్థానిక పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం
- పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతుల హామీ
- లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్
- డీపీఆర్‌తో వస్తే చాలు.. మిగతా బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడి




మిగతాది 2లో

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోయంబత్తూరు చేరుకున్నారు. కోయంబత్తూరు ఎయిర్ పోర్టులో తమిళనాడు బీజేపీ నేత అమర్ ప్రసాద్ రెడ్డి, అక్కడి తెలుగు ప్రజలు మంత్రి లోకేశ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోయంబత్తూరులోని పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉందని తెలిపారు. పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తున్నామని

మొదటి పేజి తరువాయి

# బీఆర్ఎస్ పై రూటు మార్చిన బీజేపీ

తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. బీఆర్ఎస్ లో తాజా పరిణామాలు... ప్రభుత్వం పైన క్షేత్ర స్థాయి ఫీడ్ బ్యాక్ ను బీజేపీ నాయకత్వం సేకరిస్తోంది. దీనికి అనుగుణంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. తాజా పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. ఇతర పార్టీల్లోని ప్రజా బలం ఉన్న నాయకులను చేర్చుకోవడమే కాకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులతో సమన్వయానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈనెల తొమ్మిదిన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించాలని భావిస్తోంది. రాష్ట్ర నేతలతో ఈ నెల 10, 11 తేదీల్లో ఢిల్లీలో కీలక భేటీ జరగనుంది.బీఆర్ఎస్‌లో తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో బలోపేతం అయ్యేందుకు వ్యూహాన్ని రూపొందించనున్నారు. బీఆర్ఎస్ బలహీనపడితే బీజేపీ పుంజుకునేందుకు పూర్తి అవకాశాలున్నాయని పార్టీ అగ్ర నేతలు యోచిస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు పూర్తి కాగానే రాష్ట్ర కమిటీని నియమించి, తెలంగాణలో రాజకీయ కార్యాచరణను పూర్తిగా ఢిల్లీ నుంచే పర్యవేక్షణ చేపట్టాలని భావిస్తున్నారు. ఎంపీలకు, ప్రజా ప్రతినిధులకు కీలక బాధ్యతలు అప్పజెప్పడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పావులు కదుపుతున్నారు. అలాగే, ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని, బీఆర్ఎస్‌లో ప్రజా బలం ఉన్న నాయకులను బీజేపీలోకి ఆహ్వానించాలని డిసైడ్ అయ్యారు. దక్షిణాదిన తెలంగాణ తమకు ముఖ్యమైన రాష్ట్రమని చెబుతున్న నేతలు.. ఈ నెలాఖరులో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## ఆంధ్రప్రదేశ్‌కోయంబత్తూరు

# పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ

వెల్లడించారు. "పరిశ్రమదారులు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టుతో రాష్ట్రానికి వచ్చాక నిర్మాణం పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యత మాదే. రాష్ట్రంలో పెద్దఎత్తున వాయు, జల, రోడ్డు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ఆంధ్రపదేశ్ లాజిస్టిక్ హబ్ గా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రంలో అమలు చేస్తున్న పరిశ్రమ అనుకూల విధానాల వల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టండి" అంటూ మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

# గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

హైదరాబాద్ : రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# బిహార్ అంతర్గత కలహాలపై బీజేపీ ఫోకస్?

మరోవైపు నేతల ఫిర్యాదులు విన్న అగ్రనేత అమిత్ షా, పార్టీ, కూటమిలో ఐక్యత ఉండాలని సూచించారు. కార్యకర్తలు, మద్దతుదారులు అంతా కలిసి ఉన్నట్లు ఓటర్లకు చూపించాలని హితవు పలికారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం బ్లూ ప్రింట్‌ను అమిత్ షా నేతలకు ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా బూత్ స్థాయిలో ఎన్డీయేను బలోపేతం చేయాలని సలహా ఇచ్చారు. ప్రతి పంచాయతీ నాయకుడు కనీసం 50 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించాలని, భవిష్యత్తులో ఏమి చేస్తారో వెల్లడించాలని తెలిపారు. గత బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఆవతరించింది. ఈ సారి తమ సీట్లలో కొన్నింటిని మిత్రపక్షాలతో ఇచ్చిపుచ్చుకోవాలని అనుకుంటుంది. ఇక ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వకూడదని యోచిస్తోంది. దీంతో పాటు ఆరు రాష్ట్రాలకు చెందిన పార్టీ ఇన్‌ఛార్జ్‌లు బిహార్‌లోనే ఉంటూ వ్యూహాలను అమలు చేయనున్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, గుజరాత్, మహారాష్ట్ర, మణిపుర్ నుంచి వీరు రానున్నారు. అలానే ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా నేతలు కూడా 10వ తేదీన బిహార్ చేరుకొని రాష్ట్రంలో ప్రజలను కలుస్తారని ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి ప్రేమ్ రంజన్ వెల్లడించారు. సీట్ల పంపకాలపై చర్చలు సెప్టెంబర్? 15 తర్వాత ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ మధ్యలో దుర్గా పూజ, నవరాత్రుల నేపథ్యంలో ఇవి ఆలస్యం కానున్నాయి. మిత్ర పక్షాల మధ్య ఎలాంటి సమస్య లేవు. జేడీయూ, బీజేపీ రెండు పార్టీలు దాదాపు సమాన సంఖ్యలో పోటీ చేస్తాయి. ఆ తర్వాత లోక్? జనశక్తి పార్టీ మూడో స్థానంలో చివర్లో హిందూస్థాన్ అవామ్ మోర్చాకూ సీట్లు దక్కనున్నాయి.

### - జేడీయూ సీనియర్? నేత

ప్రస్తుతం ఎన్డీఏలో బీజేపీతో పాటు ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్ పార్టీ జేడీయూ, కేంద్ర మంత్రి చిరాగ్ పాశవాన్?కు చెందిన లోక్? జనశక్తి పార్టీ (రామ్? విలాస్?), హిందూస్థానీ అవామ్? మోర్చా సెక్యూలర్? పార్టీలు ఉన్నాయి.

# సూపర్ సిక్స్-సూపర్ హిట్..

ఇదే కావడంతో దీనికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ తో పాటు బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు. గత 15 నెలల తమ పాలనలో సాధించిన విజయాలను, ముఖ్యంగా ఎన్నికల హామీల అమలు తీరును ప్రజలకు వివరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ వివరాలతో పాటు, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, సుపరిపాలన అందించడం వంటి అంశాలను ప్రజల ముందు ఉంచనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యేలా కూటమి నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో చారిత్రాత్మక విజయం సాధించిన ఎన్డీఏ కూటమి, తమ ఐక్యతను, పాలన పటిమను చాటిచెప్పేందుకు ఈ సభను ఒక అవకాశంగా భావిస్తోంది.

## ఇకపై ఆ స్కూళ్లల్లో పుస్తకాలు ముందు పెట్టుకొని పరీక్ష రాయొచ్చు..

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులపై చదువుల ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పరీక్షలు, మూల్యాంకన వ్యవస్థను సంస్కరించాలని విద్యావేత్తల అభిప్రాయం. కేవలం విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా విశ్లేషణ, తార్కిక ఆలోచన, సృజనాత్మకతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉంది. జాతీయ పాఠశాల విద్యా పాఠ్య ప్రణాళిక చట్టం- 2023, జాతీయ విద్యా విధానం- 2020లు సైతం విద్యార్థుల మూల్యాంకన ప్రక్రియను సంస్కరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి. ఈ క్రమంలో ఒత్తిడి లేని వాతావరణంలో పరీక్షలు నిర్వహించడానికి ఓపెన్ బుక్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఇటీవల సీబీఎస్సీ 9వ తరగతికి ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు.

### గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల ఆరాధ్యుడు..

ఈ విధానంలో విద్యార్థులు పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాలకు పుస్తకాలు, నోట్స్, అధ్యయన సామగ్రిని అనుమతిస్తారు. విద్యార్థులు వాటిని చూసి సమాధానాలు రాయొచ్చు. అయితే పరీక్షల్లో వచ్చే ప్రశ్నలు కూడా విద్యార్థి సమస్యా పరిష్కార శక్తి, సృజనాత్మకత, ప్రాక్టికల్ అప్లికేషన్, తార్కిక ఆలోచనా పద్ధతిని బేరీజు వేసేలా ఉంటాయి. ఈ విధానం సీబీఎస్సీ అనుబంధ పాఠశాలలో అమలు చేయనున్నారు. ఇప్పుడు రాష్ట్ర బోర్డులు సైతం ఆ దిశగా ఆలోచిస్తున్నాయి. ఇప్పటికే విద్యార్థుల మూల్యాంకన పద్ధతులను ఆధునీకరించే ప్రయత్నంలో, కేరళ పాఠశాలల్లో ఓపెన్ బుక్ పరీక్షలను అమలు చేయడాన్ని పరిశీలిస్తోంది.

### తాగొచ్చి భార్యను కొట్టడం రొమాన్స్ అవుతుందా.. సినిమాల్లో ఇలాంటి పాటలా రాసేది?

### విద్య వ్యాపారానికి అడ్డుకట్ట!

భారతదేశ పాఠశాల విద్యా వ్యవస్థ పరీక్షలు, బట్టీపట్టిన అభ్యాసం చుట్టే తిరుగుతుంది. చదువుల ఒత్తిడికి ప్రధాన కారణం పరీక్షలేననీ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. వీటిని తట్టుకోలేక దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని అరికట్టడానికి విద్యాసంస్థల్లో విద్య కౌన్సిలర్లను నియమించాలని సూచించింది. ఈ క్రమంలో ఓపెన్ బుక్ ఎగ్జామ్ విధానం తీసుకురావడం కొంత ఉపశమనం కల్పించే అంశం. పరీక్షలు అంటే ఒత్తిడి, భయం లేని పద్ధతి ఇదీ. విషయాన్నీ కంఠస్థం చేయాల్సిన అవసరం లేదు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌ను నిరోధించవచ్చు. అలాగే విశ్లేషణ నైపుణ్యాలు, విమర్శనాత్మక దృక్పథం, సృజనాత్మక ఆలోచనలకు పెద్దపీట వేస్తుంది. వాస్తవంగా సీబీఎస్సీ ఓపెన్-బుక్ అసెస్‌మెంట్ తీసుకురావడం ఇదేం తొలిసారి కాదు. 2014లో వివిధ సబ్జెక్టులలో 9, 11 తరగతులకు ఓపెన్ టెక్స్ట్-బేస్డ్ అసెస్‌మెంట్ ను ప్రవేశపెట్టింది.

# ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

మొదటి పేజి తరువాయి



కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

# రాష్ట్రపతికి ప్రధాని బ్రీఫింగ్: మోదీ పాటిస్తున్న సంప్రదాయం..

మొదటి పేజి తరువాయి



చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు వివరాలను, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో జరిపిన ద్వైపాక్షిక చర్చల సారాంశాన్ని ఆయన రాష్ట్రపతికి వివరించారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి విదేశీ పర్యటన అనంతరం రాష్ట్రపతికి ఇలా బ్రీఫింగ్ ఇవ్వడాన్ని మోదీ ఒక నియమంగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్. గురుమూర్తి 'ఎక్స్' వేదికగా చేసిన ఒక పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమైంది. "ప్రధాని మోదీ విదేశీ పర్యటనల తర్వాత రాష్ట్రపతికి బ్రీఫింగ్ ఇచ్చే ఈ ప్రోటోకాల్‌ను చూసినప్పుడల్లా, నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తనను ఎలా అవమానించారో అప్పటి రాష్ట్రపతి జైల్ సింగ్ నా వద్ద కన్నీళ్లు పెట్టుకున్న రోజులు గుర్తొస్తాయి. అహంకారంతో వ్యవహరించిన రాజీవ్ తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నారు" అని గురుమూర్తి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ తీరుతో తీవ్రంగా నొచ్చుకున్న జైల్ సింగ్, ప్రధానికి తన ఆవేదనను తెలియజేస్తూ ఒక లేఖ రాయడానికి తన సహాయం కోరారని గురుమూర్తి గుర్తుచేసుకున్నారు. తాను రాసిన ఆ లేఖను 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సంపాదకీయ సలహాదారు ముల్గావ్‌కర్ మెరుగుపరిచారని, అది 1987 మార్చి 31న ప్రచురితమైందని తెలిపారు. "ఆ లేఖ రాజీవ్ ప్రభుత్వంపై పేలిన మొదటి బాంబు. ఆ తర్వాత వారం రోజులకే ఫెయిర్‌ఫ్యాక్స్, ఆ వెంటనే హెచ్‌డీడబ్ల్యూ లంచాల కుంభకోణం, ఆపై వీపీ సింగ్ రాజీనామా, కొద్ది రోజులకే బోఫోర్స్ బాగోతం బయటపడ్డాయి. కేవలం 40 రోజుల్లో జరిగిన ఈ పరిణామాల నుంచి రాజీవ్ గాంధీ మళ్లీ కోలుకోలేకపోయారు" అని గురుమూర్తి వివరించారు. రాజీవ్ గాంధీ యాంలో దేశంలోని రెండు అత్యున్నత రాజ్యాంగ పదవుల మధ్య ఏర్పడిన అగాధం తీవ్ర సంక్షోభానికి దారితీసింది. దీనికి భిన్నంగా, ప్రధాని మోదీ తన హయాంలో రాష్ట్రపతులుగా ఉన్న రామ్‌నాథ్ కోవింద్ నుంచి నేటి ద్రౌపదీ ముర్ము వరకు అందరితోనూ రాజ్యాంగబద్ధమైన గౌరవాన్ని, సామరస్యాన్ని కొనసాగిస్తున్నారు. ఇది కేవలం మర్యాదపూర్వక చర్యే కాదని, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని నిలబెట్టే ఒక ముఖ్యమైన సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారం అనేది అహంకారంతో కాకుండా, వినయం, నిబద్ధతతో ముడిపడి ఉంటుందనడానికి ఇది నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.

# జీఎస్‌టీ తగ్గింపు నేపథ్యంలో వైరల్ అవుతున్న పుకార్లు..

మొదటి పేజి తరువాయి




ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ఎవరూ నమ్మవద్దని వ్యాపార, వాణిజ్య వర్గాలకు, సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధరలు తగ్గేందుకు వీలుగా, శ్లాబులను సవరించడం మాత్రమే జరిగిందని స్పష్టం చేసింది.

### వైరల్ సందేశంలో ఏముంది?

సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతున్న ఒక అనధికారిక సందేశం వ్యాపారుల్లో తీవ్ర గందరగోళానికి కారణమైంది. సీబీఐసీ చైర్మన్ పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఈ సందేశంలో.. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్‌టీలో కీలక మార్పులు రాబోతున్నాయని పేర్కొన్నారు. దీని ప్రకారం, వినియోగించని సెస్ క్రెడిట్‌ను వాడుకోవడానికి అవకాశం కల్పిస్తారని, పన్ను మినహాయింపు ఉన్న సరఫరాలపై కూడా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలను అనుమతిస్తారని, అలాగే ధరల సర్దుబాటుకు సంబంధించి సరికొత్త నిబంధనలు తీసుకురానున్నారని ఆ సందేశం సారాంశం. ఈ మార్పులు వ్యాపారులకు ఎంతో లబ్ధి చేకూరుస్తాయని కూడా అందులో పేర్కొనడంతో చాలామంది దీనిపై ఆసక్తి చూపారు.

### సీబీఐసీ అధికారిక ప్రకటన

ఈ తప్పుడు ప్రచారం తమ దృష్టికి రావడంతో సీబీఐసీ వెంటనే రంగంలోకి దిగింది. "సీబీఐసీ చైర్మన్ పేరుతో జీఎస్‌టీ పరివర్తన ప్రయోజనాలపై ఒక అనధికారిక సందేశం సర్క్యులేట్ అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. సెప్టెంబర్ 22 నుంచి వినియోగించని సెస్ క్రెడిట్, మినహాయింపు సరఫరాలపై ఐటీసీ, కొత్త ధరల సర్దుబాటు నిబంధనలు అమల్లోకి వస్తాయన్న వాదనలు వాస్తవ విరుద్ధం, పూర్తిగా తప్పుదోవ పట్టించేవి" అని తమ ప్రకటనలో స్పష్టం చేసింది. జీఎస్టీకి సంబంధించిన ఏ సమాచారానికైనా కేవలం ప్రభుత్వం జారీ చేసే అధికారిక నోటిఫికేషన్లు, సర్క్యులర్లు, తరచుగా అడిగే ప్రశ్నలు వంటి వాటిని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రజలకు, వాణిజ్య, పరిశ్రమల వర్గాలకు సూచించింది. ప్రస్తుతానికి ప్రభుత్వం అలాంటి సంస్కరణలను అమలు చేసే ఆలోచనలో లేదని సీబీఐసీ తేల్చిచెప్పింది. కాగా, ప్రభుత్వం ఇప్పటికే జీఎస్‌టీలో నెక్స్ట్-జనరేషన్ సంస్కరణలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పన్ను రేట్ల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించింది. గతంలో ఉన్న నాలుగు శ్లాబుల నిర్మాణాన్ని రెండుకు (5%, 18%) తగ్గించింది. 12%, 28% శ్లాబులను రద్దు చేసి, పొగాకు, సిగరెట్లు వంటి విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై 40% ప్రత్యేక రేటును కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో, అనధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్ని నమ్మి వ్యాపారులు అయోమయానికి గురికావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## భారత్, అమెరికా ఫ్రెండ్స్?

# కానీ మన దేశానికి మాత్రం మోదీ శత్రువే: ఖర్గే

### మోదీపై ఖర్గే కీలక వ్యాఖ్యలు



ఢిలి : భారత ప్రధాని నరేంద్ర మోదీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోదీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోదీ- ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. "మీరు(మోదీ) మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలను రక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీ స్నేహం ద్వితీయం" అని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు.

### 8ఏళ్లుగా హింసిస్తోంది!

సవరించిన జీఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. "మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జీఎస్టీ శ్లాబులను సవరించారు" అని ఆయన పేర్కొన్నారు.

### ఇప్పుడు మోదీ ప్రవేశించారు!

చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోదీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోదీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోదీ మద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్ అధ్యక్షుడు. "దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం" అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడం ద్వారా భారత్ అంతర్జాతీయ ఖ్యాతిని మోదీ దెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. "'ట్రంప్ నా స్నేహితుడు', 'ఫిర్ ఏక్ బార్ ట్రంప్' (ట్రంప్, మరోసారి) అని చెప్పడం ద్వారా ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారు" అని ఆరోపించారు. బిహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించారు. "మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు- వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. 'ఓట్ల చోరీ' అంశం కూడా మా ప్రధాన ఎజెండా" అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం మంచిదేనని తెలిపారు. "మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది. నేను దానిని స్వాగతిస్తున్నాను" అని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## రేవంత్ దెబ్బకు రెండు పిట్టలు

‘ఆయనొక అపర చాణక్యుడు రాజకీయ గండర గండడు! పాచిక విసిరాడంటే రాజకీయ ప్రత్యర్థులు చిత్తు కావాల్సిందే’... తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ఆయన మద్దతుదారులు తగిలించిన భుజకీర్తులు ఇవి. కాలం కలిసి వచ్చినంత వరకు ఆయన అలాగే వెలుగొందారు. 2023 ఎన్నికల తర్వాత ఆయన జాతకం తిరగబడింది. ఒకప్పుడు తన ఎత్తుగడలకు చిత్తయిన రాజకీయ ప్రత్యర్థులే ఇప్పుడు ఆయనపై పైచేయి సాధిస్తున్నారు. ఒకవైపు ఇంటిపోరు, మరో వైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూకుడుతో కేసీఆర్ పరిస్థితి తలకిందులవుతోంది. అధికారంలో ఉన్నప్పుడు ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జుట్టు దొరకపుచ్చుకొని ఒక ఆట ఆడుకున్న కేసీఆర్... ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి ఎత్తుగడలకు చిత్తు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి, అవకతవకలు జరిగాయని చాలాకాలంగా ఆరోపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవకాశం కోసం ఎదురుచూశారు. పీసీ ఘోష్ నివేదిక తదనంతర పరిణామాలతో కేసీఆర్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయిస్తామని శాసనసభలో ప్రకటించి కేంద్రానికి విజ్ఞప్తి పంపటం ద్వారా ఇటు భారత రాష్ట్ర సమితిని, అటు భారతీయ జనతా పార్టీని రేవంత్‌రెడ్డి ఒకేసారి ఇరకాటంలోకి నెట్టారు. తన చేతికి మట్టి అంటకుండా సీబీఐ భుజాలపై తుపాకీ పెట్టి కేసీఆర్‌ను దెబ్బతీసే ఎత్తుగడను ఆయన ఎంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా అవినీతి జరిగిందని చెప్పించి... కేసీఆర్‌పై చర్యలు తీసుకొని ఉంటే కక్ష సాధింపునకు పాల్పడ్డారన్న అపవాదు వచ్చి ఉండేది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉండేది. దీంతో నిజాన్ని నిగ్గు తేల్చే బాధ్యతను సీబీఐకి బదలాయించారు. ఈ చర్యవల్ల ఒక రకంగా బీజేపీ కూడా ఇరకాటంలో చిక్కుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసీఆర్ అండ్ కోకు క్లీన్ చిట్ ఇస్తే... బీఆర్ఎస్%-%బీజేపీ ఒకటేనని నిందించే అవకాశం రేవంత్‌రెడ్డికి దక్కుతుంది. అలా కాకుండా కేసీఆర్ అండ్ కోను సీబీఐ దోషులుగా నిర్ధారిస్తే తాను కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డానన్న అపవాదు నుంచి తప్పించుకోవచ్చు. ఒకవేళ సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తే ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని నిందించవచ్చు. రాజకీయాల్లో తనకు లోతు తెలియదని అనుకోవద్దని వివిధ సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యానిస్తూ రావడం ఈ సందర్భంగా గమనార్హం. ఫార్ములా వన్ కారు రేసు వ్యవహారం, ఫోన్ టాపింగ్ ఉదంతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తుపై ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్నట్టుగా ఉంది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం లడ్డూలా రేవంత్‌రెడ్డి చేతికి అందింది. అందివచ్చిన ఈ అవకాశాన్ని దొరకపుచ్చుకున్న ముఖ్యమంత్రి తనలోని రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించారు. చాతుర్యం అని ఎందుకు అనవలసి వచ్చిందంటే, కాళేశ్వరం వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలతో మాత్రమే దర్యాప్తు జరిపిస్తారని బీఆర్ఎస్ ముఖ్యులు భావించారు. వారి అంచనాలకు భిన్నంగా కేసును సీబీఐకి అప్పగించడంతో వారు కంగుతిన్నారు. అందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచుగా విమర్శించే సీబీఐని ఎంచుకోవడం ద్వారా రేవంత్‌రెడ్డి పార్టీ అధిష్ఠానాన్ని కూడా ధిక్కరిస్తున్నారని విమర్శలు చేశారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి తదుపరి చర్యలు తీసుకుంటారని భావించి, దాని ఆధారంగా చర్యలు తీసుకోకుండా నిలువరించాలని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులు ఎలా ఉన్నా తన లక్ష్యం దెబ్బతినకూడదని భావించి... ఎన్‌డీఎస్‌ఏ వంటి సంస్థల నివేదికల ఆధారంగా సీబీఐ చేత విచారణ జరిపించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ విషయంలో కూడా బీఆర్ఎస్ నేతల అంచనాలకు భిన్నంగా ఆయన వ్యవహరించారు. హైకోర్టు కూడా సీబీఐ విచారణను అడ్డుకోజాలమని ప్రకటించింది. దీంతో నీళ్లు ఇచ్చిన మహానేతపై నిప్పులు కురిపిస్తారా అంటూ కేసీఆర్ తన సొంత మీడియాలో కథనాలు వండి వార్చారు. రాష్ట్రాన్ని సాధించిన మనిషిపై సీబీఐ విచారణ జరిపించడం అన్యాయమని విమర్శలు చేశారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా మహా కుట్ర జరిగిందని, రేవంత్‌రెడ్డి%-%ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు%-%ప్రధాని నరేంద్ర మోదీ కలసి కుట్ర పన్నారని నిందించడం మొదలుపెట్టారు. ఇంకా నయం, చైనాలో ఇటీవల సమావేశమైన జిన్ పింగ్%-%పుతిన్%-%మోదీ కలసి కుట్ర చేశారని ఆరోపించడం లేదంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ప్రతిసారీ బాబు బూచీ...

తెలంగాణ ఏర్పడి పదకొండు సంవత్సరాలు దాటినా, ఇప్పటికీ రాజకీయంగా ఇబ్బంది ఎదురైన ప్రతిసారీ చంద్రబాబును బూచిగా చూపించడం భారత రాష్ట్ర సమితికి అలవాటే. ఇప్పుడు కూడా కేసీఆర్‌పై సీబీఐ విచారణ జరిగితే అందుకు చంద్రబాబు కారణమని నిందించడం మొదలు పెట్టారు. తెలంగాణ సెంటిమెంటు పూర్తిగా ఆవిరైతే కేసీఆర్‌కు అజెండా ఉండదు. కనుక రాజకీయ వ్యూహంలో భాగంగా చంద్రబాబును ముడిసరుకుగా వాడుకోవడాన్ని ఆక్షేపించాల్సింది లేదు. అయితే, సీబీఐ విచారణ పర్యవసానాలు తెలంగాణ రాజకీయాలపై ఎలా ఉండబోతున్నాయన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. మూడేళ్ల తర్వాత జరగబోయే సాధారణ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఉనికిలో ఉండకూడదని రేవంత్‌రెడ్డి బరాబర్ కోరుకుంటున్నారు. కాంగ్రెస్%-%బీజేపీ మధ్యనే ఎన్నికల పోరు కేంద్రీకృతం కావాలని, మూడో పార్టీ రంగంలో ఉండకూడదు అన్నది రేవంత్‌రెడ్డి అభిమతం.

## జలానికి బలాన్నివ్వాల్సింది పోయి!



తెలిసినోళ్లకు చెప్పొచ్చు.. తెలియనోళ్లకూ చెప్పొచ్చు. చిక్కంతా ఈ తెలిసీతెలియని వారితోనే. అందరికీ అంతా, అన్నీ తెలియాలని లేదు. తెలియని విషయాలు తెలుసుకోవడంలో తప్పూ లేదు. అంతేగానీ తెలిసీతెలియనితనంతో అంతా తెలుసనే షోతో నెట్టుకొచ్చే బాపతే చాలా బాధాకరం. మేధావులుగా చెలామణి అయ్యేవారు, ఎన్నో చూశాం, ఎన్నెన్నో చేశామని.. తమకు తాముగానే లేనిది ఆపాదించుకుంటూ పక్కోరిని పట్టించుకోకుండా, చెప్పేవారిని చులకనగా చూసే మైండ్‌సెట్‌తో మహా చిక్కులే.అడిగినవారికి విలువిచ్చినట్టా.. తాము అడిగింది ఆటవిడుపునకే తప్ప మరేమీ లేదన్నట్టుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూడా సంశయించకుండా తెగిస్తారా..? ‘నేను కొట్టినట్టు చేస్తా%ొ% నువ్వు ఏడ్చినట్టు చెయ్యి..’ అనేది ఒక తీరు. అలాగే ‘నేను అడుగుతా.. నువ్వు చెప్పు, నేను విన్నట్టే చేస్తా.. మీతో మాట్లాడినట్టే నటిస్తా గానీ, ఫైనల్‌గా నేను చేసేదే చేస్తా.. నాకు నచ్చిందే రాస్తా..’ అనేది మరో తీరు. తోచినట్టుగా, అవసరం ఉన్నట్టుగా, అనుకూలంగా రాసేదే అని ముందే డిసైడ్ అయితే, ఆ మాత్రం దానికి ఇంత కథెందుకో? అన్నేసి రోజులెందుకో? అంతేసి మందిని పిలవడమెందుకు? గుక్కతిప్పుకోకుండా పని చేస్తున్నామని, ఒక్కొక్కరిని గంటల పాటు ప్రశ్నల మీద ప్రశ్నలు అడగడం ఎందుకు? పిలిస్తే వచ్చినోళ్లంతా తప్పుచేసినోళ్లా.. తప్పును వకాల్తా పుచ్చుకున్నోళ్లా.. కాదు కదా? మరి ఆల్రెడీ డిసైడ్ అయిన తీర్పునకు ఇప్పుడు విచారణ అన్న తీరుగా ఆ ప్రత్యేక ప్రదర్శన ఎందుకై ఉంటుంది? కండ్లముందు కనిపిస్తున్న నిజాలను కారుచీకట్లలోకి నెట్టేందుకు పడుతున్న శ్రమను ఏమనుకోవాలి? నోట్లోకి వెళ్తున్న బుక్కెడు బువ్వను నేలపాలు చేసే తీరుగా నెరపుతున్న వైనాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అదేమీ చిన్నాచితక ముచ్చటేం కాదు. ప్రపంచమే అబ్బురపడి ఔరా.. అనిపించేలా నిర్మితమైన ఎత్తిపోతల కాళేశ్వరం. పురుడు పోసుకున్న నాటి నుంచి ప్రజలకు ఉపయోగంలోకి వచ్చేవరకు దాని గురించి దాచింది లేదు, ఎవ్వరి కళ్లకూ గంతలు కట్టింది అంతకన్నా లేదు. అందరూ అన్నీ చూడొచ్చు.. అన్నింటిని పరిశీలించొచ్చు.. అన్నట్టే వదిలేశారు. అలాంటి మహాద్భుతాన్ని మట్టిలో కలిసిపోబోతోంది అన్నట్టుగా నడిపిస్తున్న ఈ చరిత్ర ఎవరినుద్దేశించి రాస్తున్నట్టు? పూడుకుపోయిన బీళ్లు మళ్లీ నోళ్లు తెరిచేలా ఉబలాటపడుతున్న పెద్దరికం ఏ భవిష్యత్తు తరాలను బలివ్వడం కోసమో? మంచినెప్పుడు మెచ్చుకోవాల్సిన అవసరం లేకున్నా, చెడును తట్టి లేపడమే దయనీయ స్థితి. నలుగురిది ఒక దారైతే, ఒక్కడుపోయేదే సరైనదనే వాదన వెనుక మతలబు ఏమై ఉంటుందో కదా? సరే ఒక్కడే నాలుగు దారులు వేసే వెసులుబాటు ఉండొచ్చు, ఒక్కడితోనే ఎన్నో నెరవేరే అవకాశాలూ ఉండొచ్చు. కానీ, ఒక్కడు సక్రమమా.. అక్రమమా.. సరైనదేనా.. సంక్లిష్టమా.. అనే పరిపరి విధాలైన అనుమానాలను పట్టించుకొని ముందుకెళ్లాల్సిన అవసరం తప్పనిసరి. కాళేశ్వరం కూలిందా.. కూలుద్దా.. కూలడానికి రెడీ అయ్యిందా? లేదంటే ‘కూల్చండి మహా ప్రభో.. నేనుండలేన’ని దానంతట అదే మొరపెట్టుకుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది. ప్రకృతే దాని పర్యవసానాలతో పరీక్షలు పెడుతుంది. కానీ, జరిగిన తప్పిదాన్ని సూక్ష్మంలో వెతికి, అల్పాన్ని అధికంగా కాకుండా అత్యధికంగా, అంత పెద్ద నిర్మాణం మొదటికే మోసం అనే ఆలోచనను జనాల్లోకి చేర్చేందుకు ఉబలాటపడుతున్నారనేది కమిషన్ ముందు హాజరైన పెద్దల అభిప్రాయాలను చూస్తే తెలిసిపోతోంది. పెద్ద కట్టడంలో చిన్న లోపాలు సహజం. అంతమాత్రాన ఇక కథ కంచికే, కాళేశ్వరం కూలుటకే.. అన్నట్టుగా పనిగట్టుకొని చేసే ప్రచారాన్ని ఎవరూ పసిగట్టలేరనే పబ్లిసిటీనీ విస్తృతంగా చక్కర్లు కొట్టిస్తూనే ఉన్నారు. చూపులేనోడికి కావాల్సింది కళ్లు. అవి ఎవరిస్తేనేం.. ఏ రంగువైతేనేం..! రంగునే చూడలేని వ్యక్తికి అయ్యో%ొ% నలుపు రంగు మనిషివి ఇస్తున్నారటా అనే ఆందోళన ఉండదు. ఎరుపు మాత్రమే కావాలనే పట్టుదలకు అంతకన్నా పోడు. అవసరం ఉన్నప్పుడు ఇచ్చినవారు అందరికన్నా ఎక్కువే అవుతాడు. పడావు పడ్డ భూములను పచ్చగా చేసేందుకు కేసీఆర్ తరలివచ్చాడు. ప్రతిపక్షమా.. అధికార పక్షమా.. అనేది కాకుండా ఆయన కేవలం ప్రజాపక్షంగా మారడానికి ఆ తెగింపే పనిచేసింది. ఇల్లు కట్టడమే కాదు, కాపురాన్ని చక్కదిద్దుకోవాలనే కసితో తెచ్చిన రాష్ట్రంలో తెగించి ప్రాజెక్టులను చేపట్టి అనుకున్న సమయానికి చేసిచూపారు. అందుకే దుబాయి.. బొగ్గుబాయి.. వంటి బాటలకు వెళ్లిన వారంతా తమ బాయిల కాడ్నే బతుకు దెరువు ఉందని తిరుగుబాటపట్టారు. చేతినిండా పనులతో సకుటుంబంగా గడిపారు. వాళ్లకు అప్పుడు కావాల్సింది కారు గుర్తా.. కాంగ్రెస్ పార్టా.. అనేది కాదు, ఆ సమయానికి తమకు కావాల్సినవి ఇచ్చిన మహోన్నత వ్యక్తి మాత్రమే. అదే పనిని కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేశారు. ఫలాలను గుమ్మానికి దొర్లించారు. ఎంత చేసినా కాళేశ్వరంలోని, అందునా మేడిగడ్డలోని ఆ రెండు పిల్లర్లను తిరిగి నిర్మాణం చేయడం, ఆ బ్లాక్‌ను పూర్తిగా సంస్కరించడం చేయాల్సిన అనివార్యమే తప్ప మరేమీ చేసేది ఉండదు. మిగతా ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేవని స్వయానా బయటకు చెప్పకున్నా ప్రభుత్వ పెద్దల సనుగుడో, మాటమార్పుడో చూస్తుంటే తెలిసిపోతున్నదే. కాళేశ్వరం అంటే 2014కి ముందు వరకు కేవలం పరమశివుడు కొలువైన ముక్తీశ్వర పీఠం. ఆ తర్వాత భగీరథుడిని నేలకు దింపిన ఆ శివుడి అంశనే ప్రేరణగా తీసుకొని గంగమ్మ తల్లి (గోదారమ్మ)ని యావత్ తెలంగాణకు పారించి పరమ పవిత్రమైన జలదృశ్యాన్ని లిఖించిన కేసీఆర్ కలల స్వరూపంగా రూపుదిద్దుకుంది. రాత్రికి రాత్రే బాయికి పెట్టిన మోటరేసి నీళ్లు కాల్వలో పారేట్టు చేసేందుకు కేసీఆర్ ఏం దివి నుంచి భువికి దిగొచ్చిన అతీత శక్తిస్వరూపుడేం కాదు. తీక్షణంగా పరిశీలించడం ఆయన చేసిన నిపుణత. గగ్గోలు పెట్టడం కాదు, గమనించాలనే సోయితో సావధానంగా ముందడుగు వేసిన నైపుణ్యం ఆయన సమయస్ఫూర్తి. అందులోంచి పుట్టిందే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఇప్పుడు కొందరు నెత్తీనోరు కొట్టుకుంటూ గగ్గోలు పెడుతున్నట్టు తుమ్మిడిహట్టికి, మేడిగడ్డకు తేడా స్వల్పమే. అదీ నిపుణుల సూచనలు, అధ్యయనాల ఆధారంగా మార్పునకు ఇబ్బందులేం లేవని తెలుసుకుని షురూ చేసిందే. ఇక అక్కడి నుంచి నీళ్లకు నడక నేర్పే లౌక్యాన్ని తెలివిగా ఒడిసిపట్టారు కేసీఆర్. ప్రాణహిత, గోదావరి కలిసే మేడిగడ్డ సెంటర్ పాయింట్‌గా రూపకల్పనకు శ్రీకారం జరిగింది. అక్కడి నుంచి గ్రావిటీతో అసాధ్యమనే విషయం తెలుసుకొని అన్నారం, సుందిళ్ల అనే బ్యారేజీల రూపకల్పన, సుందిళ్ల నీటిని ఎల్లంపల్లికి తరలించి అక్కడి నుంచి నందిమేడారం, గాయత్రి పంప్‌హౌస్‌కు తరలించడం ఓ గొప్ప ప్రక్రియ. ఇక ఈ పంప్‌హౌస్‌లో ఉండే బాహుబలి మోటర్ల గురించి ప్రపంచమే అబ్బురపడే పరిస్థితి. (అయితే ఇక్కడ మాత్రం కొందరికి కడుపులో పేగులు కమిలే వాసన. అది వేరే విషయమనుకోండి) వాటితో ఎస్సారెస్పీకి చెందిన రెండు కెనాల్స్‌లో నీటిని పంపింగ్ చేసి గ్రావిటీ ద్వారా మిడ్ మానేరుకు తరలించడం మరో అద్భుతం. ఎక్కడి మేడిగడ్డ, మరెక్కడి మిడ్ మానేరు! దారెంటా పచ్చని రంగులే. ఇక ఈ కేంద్రబిందువైన మిడ్ మానేరు నుంచి మరింత అద్భుతమైన అనంతసాగర్‌కు, అక్కడి నుంచి రంగనాయక్ సాగర్‌కు, తర్వాత మల్లన్న సాగర్‌కు, కొండపోచమ్మ, గంధమల్ల, బస్వాపూర్.. ఇలా చెప్పుకొంటూపోతే కాళేశ్వరం అద్భుతమనే పదానికే అద్భుతమైన అర్థాన్ని తెచ్చిన ఒకానొక బృహత్తర ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టుపై చిలువలు పలువలుగా కాకుండా డొక్క గుంజుకపోయి, సావుతో దోస్తీ చేస్తున్న తెలంగాణ రైతన్నకు కాస్త కండ్లలో వెలుగు, కండలో రకతం వచ్చేలా చేసిన గొప్ప పనికి పట్టాభిషేకం చేయకున్నా, జరిగిన లోపాలను గుర్తించి, జరగాల్సిన సవరణలకు శ్రీకారం చుట్టి జలానికి బలాన్ని ఇవ్వడమే తక్షణ కర్తవ్యం. బుక్కెడు బువ్వపెట్టే ఆ అన్నదాతకు అదొక్కటి సమకూర్చి, మీకు మీరుగా తర్వాత ఎన్నైనా పెట్టుకోవచ్చు, ఎంత దూరమైనా వెళ్లొచ్చు. అలా చేయకపోతే రాతి కుండకు, ఇనుప తెడ్డు మాదిరిగా వ్యవస్థ తయారవుతది. ఏదేమైనా అన్నింటినీ అందరూ గమనిస్తున్నారనేది నగ్నసత్యం. అంగీకరించాలని ఉన్నా మనసొప్పని చేదు నిజం.

## ప్రపంచానికి ఉక్కు మనకు తుక్కు!





భారతీయ ప్రాచీన లోహ పరిశ్రమకు కలికితురాయిగా నిలిచిన తెలంగాణ ఉక్కు పరిశ్రమపై ఒకవైపు ప్రపంచ శాస్త్రజ్ఞులు దృష్టిసారిస్తుంటే, స్థానిక ప్రజలకు మాత్రం దాని ప్రాచీనత, ప్రాధాన్యం తెలియడం లేదు. సుమారు 2000 ఏండ్ల కిందట ఉక్కు- ఇనుము తయారీ కేంద్రంగా భాసిల్లిన ధర్మపురి నియోజకవర్గంలోని నూతన మండల కేంద్రమైన బుగ్గారం గ్రామ సమీప రణంకోట గుట్టను కొందరు ఇటీవల మొరం కోసం తవ్వుతున్నారు. దీంతో ప్రాచీన చారిత్రక సాక్ష్యాలు, అపురూప ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయి. కర్ణాటక, సేలం తదితర ప్రాంతాల్లో క్రీస్తుపూర్వం నుంచే ఇనుము, ఉక్కు తయారయ్యేవి. కోనసీమ ఉక్కుగా, అయస్కాంత తత్వం కలిగిన%ొ% పదును తరగని, వన్నె చెరగని ఉత్తర తెలంగాణ ప్రాంతంలో తయారయ్యే ప్రత్యేక ఉక్కు, ఇనుమును ప్రపంచంలోని అన్ని వృత్తులవారికి అవసరమైన పరికరాల తయారీకి వినియోగించేవారు. క్రీ.పూ 300 నుంచి క్రీ.శకం 1850 వరకు ప్రపంచ వాణిజ్య విపణికి ఇక్కడి ఉక్కు సరఫరా కావడం విశేషం. బ్రిటన్ పారిశ్రామిక విప్లవం అనంతరం దేశీయ ఉక్కు పరిశ్రమ సంక్షోభంలో పడింది. యాంత్రిక స్టీలు వినియోగం పెరిగి, స్థానిక తయారీ వస్తువుల వాడకం క్రమేపీ తగ్గుముఖం పట్టింది. దాంతో కొంతకాలానికి ఇవి కనుమరుగయ్యాయి. తెలంగాణ ప్రజల కుటీర పరిశ్రమల్లో ఇనుము-ఉక్కు తయారీ ప్రధాన పాత్ర పోషించింది. ఉత్తర తెలంగాణలోని ఇందూరు, ఇందుర్తి, ఇందారం, ఇనుగుర్తి, ఇనుగుర్తాల, కొలిమికుంట కమ్మరిపెల్లి, చిట్యాల, చిట్టాపూర్, చెక్కల, ముద్దపల్లి తదితర గ్రామాల పేర్లు ఇనుము ఉక్కు పేరిటనే వ్యవహారంలోకి వచ్చాయి. తెలంగాణలో అలనాడు 90 ఇనుము ఉత్పత్తి, 15 ఉక్కు ఉత్పత్తి కేంద్రాలు ఉండేవని డచ్ లోహశాస్త్ర పరిశోధకులు తెల్మాలో తెలిపారు. అవిభక్త కరీంనగర్ జిల్లాలో జగిత్యాల, ఇబ్రహీంపట్నం, కల్లెడ ఉక్కు తయారీ, అలాగే మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, వర్షకొండ, కిషన్‌రావుపేట తదితర అనేక ప్రాంతాల్లో ఇనుము ఉత్పత్తి కేంద్రాలు ఉండేవి. బుగ్గారం సమీపంలోని ‘రణంకోట గుట్ట’ అత్యంత ప్రాచీన తయారీ కేంద్రంగా భాసిల్లినట్టు పరిశోధనల్లో తేలింది. ఈ ప్రాంతాల్లో కాలిన ఇనుము, ఉక్కు ఇందూరు (నిజామాబాద్) నుంచి విదేశీ విపణులకు ఎగుమతి అయినట్టు ఆధారాలున్నాయి. చారిత్రక పరిశోధకులు చెప్తున్నట్టుగా ‘ఇందూరు’ను ‘ఇంద్రపురం’గా కాక ‘ఇనుమూరు’గా పేర్కొని ఉంటారన్న ప్రాచీన లోహశాస్త్ర పరిశోధకుల భావనకు బలమైన ఆధారాలు లభించాయి. ఇంతటి ప్రాధాన్యం గల ఈ ప్రాంత ఇనుము-ఉక్కు తయారీపై దేశ విదేశీ ప్రాచీన లోహశాస్త్ర పరిశోధకులు ఇటీవలి కాలంలో విశేష ఆసక్తి కనబరుస్తున్నారు. రణంకోట గుట్టపై సహస్రాబ్దుల కాలం నాటి సరాలు, బట్టీలు, చిట్టెం (ఇనుము తయారీలో మిగిలిన వ్యర్థ పదార్థం), శిథిల అవశేషాలను ప్రముఖ చారిత్రక పరిశోధకులు, ధర్మపురి ప్రాచ్య డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ జైకిషన్ కనుగొన్నారు. శస్త్రచికిత్సకు అవసరమైన పరికరాల తయారీ కోసం ఇక్కడి ఉక్కు-ఇనుము పశ్చిమాసియా, ఐరోపా దేశాలకు ఎగుమతి అయినట్టు ఆయన పరిశోధనల్లో తేలింది. డచ్‌కు చెందిన తెల్మాలో, లండన్‌కు చెందిన జేమ్స్ అలెన్, జోన్ జూలిఫ్, జేక్ కేన్, బెంగళూరుకు చెందిన శారద శ్రీనివాస్, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్ రంగనాథన్, కాన్పూర్ ఐఐటీ లోహశాస్త్ర విభాగాధిపతిగా పని చేస్తూ దివంగతులైన ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం చేసిన విశేష పరిశోధనలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. అనేక ప్రాంతాలు తిరిగి, శ్రమకోర్చి జైకిషన్ వీటితో తయారైన అపురూపమైన, విలువైన వస్తువులను సేకరించారు. వాటిని కాన్పూర్ ఐఐటీ లోహ పరిశోధన శాఖకు సమర్పించి, భద్రపరి చారు. ధర్మపురి క్షేత్రానికి విచ్చేసిన విదేశీ లోహశాస్త్ర పరిశోధకులందరూ జైకిషన్ చేస్తున్న పరిశోధనలను పరిశీలించి అభినందించారు. భారతదేశంలో టీఎల్ (థర్మో లుమినిసెంట్) ల్యాబొరేటరీ పరీక్షల సౌకర్యం ఉండి ఉంటే ఈ కేంద్ర ప్రాచీనత స్పష్టమయ్యేదని విదేశీ చారిత్రక పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రపం చ ప్రాచీన లోహపరిశ్రమకు ఆధారభూతమైన, ప్రాచీన చారిత్రక సాక్ష్యంగా నిలిచే రణంకోట ప్రాంత రక్షణకు పాలకులతో పాటు ప్రజలు తగిన చర్యలు చేపట్టడం అత్యవసరం.

## పరోక్ష పన్నుల ప్రత్యక్ష బాదుడు

ఓ ఎలుక తొలుత కన్యగా మారి, వివిధ పరిణామాల తర్వాత మళ్లీ తన అసలు రూపాన్ని సంతరించుకొని సంతోషపడిన కథను మనందరం విన్నాం. ఆ కథేమిటంటే, ఓ ఎలుక కన్యగా మారుతుంది. ఆ కన్యను పెంచిన ఫాదర్ ఆమెకు వివాహం చేయాలనుకున్నాడు. అందుకు తగిన వరుడి కోసం వెతికాడు. తొలుత సూర్యుడు అత్యంత శక్తివంతమైన, యోగ్యుడైన వ్యక్తిగా భావించాడు. కానీ, సూర్యుడిని మేఘాలు కమ్మేయడం చూసిన ఆ ఫాదర్ తన మనసు మార్చుకున్నాడు. ఆ మేఘాలను గాలి ఎగరేసుకుపోయింది. దీంతో గాలికి మేఘాల కంటే ఎక్కువ శక్తి ఉందని ఆయన అనుకున్నాడు. కానీ, గాలిని పర్వతం అడ్డుకున్నది. అయితే, లోపలికి దూసుకెళ్లి మరీ కొండను తొలుస్తున్న ఎలుక శక్తి ముందు ఆ పర్వతం నిలవలేకపోయింది. ఇది చూసిన ఆ ఫాదర్ కన్యను మళ్లీ ఎలుకగా మార్చేశాడు. చివరికి ఓ ధైర్యవంతుడైన ఎలుకకు ఇచ్చి వివాహం చేశాడు. మన దేశంలో అమలవుతున్న వస్తు, సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్- జీఎస్టీ) వ్యవహారం కూడా అచ్చం ఇలాంటిదే. ఆరు శ్లాబ్‌ల జీఎస్టీని రెండు శ్లాబ్‌లుగా ఆకర్షణీయంగా మారుస్తామని ప్రధాని ఇటీవల వాగ్దానం చేశారు. కానీ, తాజాగా జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకొచ్చిన సంస్కరణలు జీఎస్టీని కఠినమైన ఐదు శ్లాబ్‌లుగా మార్చేశాయి. 0 శాతం, 3 శాతం (బంగారంపై), 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. 28 శాతం శ్లాబ్‌ను 40 శాతం శ్లాబ్‌తో భర్తీ చేశారు. అయితే 12 శాతం శ్లాబ్‌ను తొలగించడంతో ఎలుక మళ్లీ తోకలేని ఎలుకగా మారిపోయింది. తాజా జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చేపట్టిన మదింపు అనేక వస్తువులు, సేవలపై రేట్ల తగ్గింపును పరిగణనలోకి తీసుకున్నదా? అనే అనుమానం కలుగకమానదు. ఇందులో తగ్గింపులతో పాటు కొన్నింటిపై జీఎస్టీ పెంపుదల కూడా ఉంది. ముఖ్యంగా, జీఎస్టీ పెరుగుదల మూలంగా ఇంధన ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంది.బొగ్గుపై ప్రస్తుతమున్న 5 శాతం స్థానంలో ఇకపై 18 శాతం పన్ను విధిస్తారు. ప్రస్తుతం బొగ్గుపై 5 శాతం జీఎస్టీతో పాటు టన్నుకు రూ.400 లెవీ కూడా ఉన్నమాట వాస్తవమే. కానీ, ఈ లెవీని ఈ సంవత్సరంలో ఏదో ఒక సమయంలో ఎత్తివేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఎందుకంటే రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని భర్తీ చేయడానికి తీసుకున్న అన్ని రుణాల చెల్లింపులు త్వరలో పూర్తవుతాయి. తద్వారా ఈ లెవీని ఎత్తివేసే అవకాశం ఉంది. కానీ, విద్యుత్తు ఉత్పత్తికి ఆధారమైన బొగ్గుపై తాజాగా పెంచిన 13 శాతం జీఎస్టీ మాత్రం అలాగే ఉండిపోతుంది. అంతేకాదు, ఇది విద్యుత్తుతో పాటు అన్ని రకాల వ్యయాలను పెంచుతుంది. విద్యుత్తును మొదటినుంచీ జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం లేదు. కాబట్టి, దానిపై ఎలక్ట్రిసిటీ డ్యూటీ వేస్తారు. దానిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు. అందువల్ల బొగ్గు ధరపై పడుతున్న ఈ అదనపు ఖర్చు విద్యుత్తు ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. తద్వారా ఇది దేశంలోని పరిశ్రమలు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులపై అదనపు భారం మోపుతుంది. తాజా జీఎస్టీ సంస్కరణలో తీసుకున్న నిర్ణయం మేరకు పెట్రోలియం ఉత్పత్తుల వ్యయం కూడా పెరగనున్నది. ఎందుకంటే ముడిచమురు, శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను పైప్‌లైన్ ద్వారా రవాణా చేసే సేవపై ప్రస్తుతమున్న జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. చమురు క్షేత్రాల అన్వేషణ, అభివృద్ధి, చమురు ఉత్పత్తికి సంబంధించిన జాబ్ వర్క్‌లపై కూడా జీఎస్టీ పెంచారు. ఈ కారణంగా పెట్రోలియం ధరలూ పెరుగుతాయి.తాజా సమావేశంలోనూ పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. కాబట్టి, ఈ అదనపు వ్యయాల భారం పూర్తిగా చమురు మార్కెటింగ్ కంపెనీలపైనే పడుతుంది. ప్రపంచ మార్కెట్‌లో ముడిచమురు ధరల్లో మార్పులతో సంబంధం లేని ధరల నిర్ణయ విధానాన్ని ఈ కంపెనీలు కలిగి ఉన్నాయి. కాబట్టి పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయి. జీఎస్టీ పెంపును నిందించకుండా, ఈ భారాన్ని వినియోగదారులు మోయాల్సి ఉంటుంది. వినియోగదారుల కళ్లకు స్పష్టంగా కనిపించే వస్తువులపై జీఎస్టీని తగ్గించి, వినియోగదారుడికి నేరుగా సంబంధం లేని వస్తువులపై జీఎస్టీని పెంచారు. తద్వారా పరోక్ష పన్నులు మరింత పరోక్షంగా మారాయి. వస్త్ర, ఎరువుల రంగాలపై ఉన్న సుంకాలను తొలగించడం స్వాగతించదగినదే. కానీ, ప్రభుత్వం వాటికి బదులుగా కొత్త ఆదాయ మార్గాలను సృష్టించుకున్నది. పాల ఉత్పత్తుల నుంచి పెన్సిల్ తయారీ వరకు అనేక రంగాలకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చింది. కానీ, వీటి ఇన్‌పుట్‌లపై జీఎస్టీ విధిస్తారు. వివిధ రకాల కలపపై సుంకం తగ్గించినప్పటికీ, ఇంకా 5 శాతం జీఎస్టీ కొనసాగుతున్నది. పెన్సిల్‌పై సుంకం సున్నా. కానీ, దీనివల్ల తయారీదారుడు ఇన్‌పుట్‌లపై చెల్లించిన పన్నులను పూర్తి ఉత్పత్తిపై చెల్లించిన పన్నుతో సరిచేయడానికి అవకాశం లేదు. లగ్జరీ, ప్రీమియం వస్తువులను సరిగ్గా నిర్వచించలేక, వాటి మధ్య వ్యత్యాసాన్ని స్పష్టం చేసే చక్కటి అవకాశాన్ని జీఎస్టీ కౌన్సిల్ కోల్పోయింది. ఇప్పుడు ఈ రెండు వర్గాలను ఒకే గాటన కట్టడంతో రెండింటిపై 40 శాతం పన్ను విధిస్తారు. ఉన్నతవర్గాల ప్రత్యేక ఆసక్తి, ఆకర్షణ కారణంగా ధర పెరిగినప్పుడు డిమాండ్ పెరిగే వస్తువులుగా లగ్జరీ వస్తువులను సరిగ్గా నిర్వచించాల్సింది. డెలివరీ సేవలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచడం, జీఎస్టీ పరిమితి కంటే తక్కువ లావాదేవీలు కలిగిన స్విగ్గీ వంటి డెలివరీ

## మన బ్యాంకు డీసిసిబి నినాదాల తో యువకుల బైక్ ర్యాలీ

సెంట్రల్ బ్యాంక్ బ్రాంచ్లో డిపాజిట్ చేస్తే అధిక వడ్డీ

సెంట్రల్ బ్యాంక్ ఏజీఎం వెల్లడి



అక్షర విజేత మెంటాడ: సెంట్రల్ బ్యాంక్ ఆదేశాలతో ఆదివారం ఉదయం మండల కేంద్రమైన మెంటాడ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంకు ఏజీఎం అరసాడ శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ చల్లపేట సెంట్రల్ బ్యాంక్ బ్రాంచిలో డిపాజిట్లు చేస్తే మిగతా బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇవ్వడం జరుగుతుందని, ఈ బ్యాంకులో రైతులకే కాక మిగతా ఖాతాదారులకు అనేక రకాల రుణాలపై అతి తక్కువ వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. సెంట్రల్ బ్యాంకు విశిష్టతను, బ్యాంకు సేవలు పనితీరు పై బైక్ ర్యాలీపై మండల ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ అభివృద్ధికి యువత, ఖాతాదారుల కు అవగాహన కల్పించేందుకు వివిధకార్యక్రమాలతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తక్కువ వడ్డీకే రుణాలు, డిపాజిట్లపై అధిక వడ్డీ ఇచ్చిన ఏకైక బ్యాంకు సెంట్రల్ బ్యాంక్ అని ఆయన కొనియాడారు. మన బ్యాంకు డిసిసిబి అనే నినాదంతో గ్రామంలో బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లపేట బ్రాంచి మేనేజర్ పాండ్రంకి శ్రీనివాసరావు, మెంటాడ పీఏసీఎస్ సీఈవో వెంపడాపు ప్రసాదరావు, చల్లపేట బ్రాంచి సూపర్వైజర్ నారాయణరావు, పిఏసిఎస్ సిబ్బంది పతివాడ విశ్వేశ్వరరావు, అరసాడ విజయ్ మూర్తి, పి చిరంజీవి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకోట గ్రామంలో ఏసీ కాలనీ అగ్ని ప్రమాదం

మూడు కుటుంబాలు అల్లకల్లోలం





అక్షర విజేత రావులపాలెం :డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో నివసిస్తున్న కొల్లి సత్యవతి అనే వెక్తి ఇద్దరు కుమారులు కుటుంబంతో నివసిస్తున్న బంగాళా పెంకు తో కట్టిన ఇల్లు ఆదివారం ఉదయం ఎవరూ లేని సమయంలో హటాత్తుగా మంటలు వ్యాపించాయి చుట్టుపక్కల ఉన్న వారు గమనించి అప్రమత్తం అయ్యారు అప్పటికే చేజారిపోయింది అక్కడ ఉన్న వారు అగ్ని మాపక ధలం కు తెలియజేయగా అగ్ని మాపక ధలం వచి చెలరేగుతున్న మంటలను అదుపు చేశారు ఈ అగ్ని ప్రమాదాం లో షుమారు ఆరు కాసుల బంగారం లక్ష రూపాయలు నగదు ఎండి ఇత్తడి మరికొన్ని బీరువా మంచాలు తో పాటు పది లక్షల రూపాయలు పైగా ఆస్తి నష్టం జరిగింది సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలు ఇద్దరు పిల్లలతో కన్నీరు మున్నీరుగా ఆవేదన వ్యక్తం చేశారు ఈ సంఘటన పై రావులపాలెం పోలీసులు విచారణ చేపట్టారు.

## గొల్లపూడి లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం





అక్షర విజేత మైలవరం: విజయవాడ రూరల్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం,విజయవాడ రూరల్, గొల్లపూడి,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గొల్లపూడి లోని ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన జనసైనికులు.జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కోల రాజు ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడి లోని అపార్ట్మెంట్లో బెస్ట్ సూపర్ స్పెషాలిటీ వైద్యులచే అన్ని రకాల రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.బెస్ట్ సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంతోష్ కృష్ణ మాట్లాడుతూ ..పేదలకు ఉచిత వైద్య శిబిరం ద్వారా అనేక రకాల వ్యాధులవారికి పరీక్షల నిర్వహించి కావలసిన మెడిసిన్ అందజేయడం జరుగు తుందన్నారు.వంద పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు మా వద్ద కిడ్నీ మార్పిడి న్యూరాలజీ న్యూరో సర్జరీ జనరల్ సర్జరీ ఆర్థోపెడిక్ లాప్రోస్కోపిక్ సర్జరీ తదితర అత్యవసర కేసులు చూడబడతాయి అన్నారు.వ్యాధులు ఉన్నవారు వ్యాధులు,మధురకముందేజాగ్రత్తలు తీసుకోవాలన్నారు,అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించుకొని ముందుగా జాగ్రత్తలు వహిస్తే,ఆరోగ్యంసక్రమంగాఉంటుందన్నారు.నిర్లక్ష్యానికి గురిచేసి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటే దాని ద్వారా వచ్చే తీవ్రతలు ఎక్కువగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అన్నారు.ఈ కార్యక్రమానికి కోలా రాజు విజయవాడ రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు, కనిగంటి రాంబాబు ఉపాధ్యక్షులు, కే.ఎన్.కే ప్రసాద్, కస్తూరి శ్రీనివాస్ రావు, కిరణ్, పగడాల శ్రీనివాసరావు,జనసేన నాయకులు,మరియు మహిళలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ లో రైతులకు సమృద్ధిగా యూరియా సరఫరా

పిఎసిఎస్ అధ్యక్షులు,దేవవరపు రాజబాబు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : ఈ ఖరీఫ్ సీజన్ లో కొరత అనేదే లేకుండా సమృద్ధిగా రైతులకు యూరియా సరఫరా చేయనున్నట్లు పిఎసిఎస్ అధ్యక్షులు దేవవరపు రాజబాబు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) వద్ద ఆదివారం ఆయన జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్,మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ సహా కూటమి నాయకులతో కలిపి రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండల వరి.రైతులఊరీ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని పిఏసీఎస్ చైర్మన్ రాజబాబు సొసైటీకి 267 (45 కిలోలు) బస్తాల యూరియా మంజూరుకు కృషి చేశారు.యూరియా వస్తా ధర 266.50 కాగా ఒక్కో రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియాను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర నాటక కమిటీ సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు పల్లా విలియం కేరి, మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,టిడిపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు,బీ పెదిరెడ్డి శీను,గొర్రెల రాజు బాబు,మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు,దేవవరపు ఆనంద్,పెదిరెడ్డి పద్మావతి,అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు హు టీ కట్టా శ్రీను, పిఏసిఎస్ సీఈవో పీ.నాగభూషణం సహా సొసైటీ సిబ్బంది రైతులు పలువురు పాల్గొన్నారు.

## మరాఠా రిజర్వేషన్ ఆందోళన - సమతుల్య పరిష్కారం ఆవశ్యకత

(సి.హెచ్.ప్రతాప్)

అక్షర విజేత మెంటాడ: మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ డిమాండ్లు మళ్లీ ఉధృతమవుతున్నాయి. ముఖ్యంగా మానోజ్ జరాంగే%-%పాటిల్ చేపట్టిన నిరాహార దీక్ష, ఆయన చేసిన రాజకీయ పార్టీలకు హెచ్చరిక రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని కుదిపేశాయి. జరాంగే పట్టుదలతో ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ప్రభుత్వ ఆదేశం ద్వారా మరాఠాలను "కున్బి" వర్గంగా గుర్తించేందుకు మార్గం సుగమమైంది. ఇది మరాఠా వర్గానికి ఉపశమనం కలిగించినా, మరోవైపు ఇతర వెనుకబడిన వర్గాల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తించింది.ఈ అంశం కేవలం ఒక వర్గానికి సంబంధించినది మాత్రమే కాదుబీ మహారాష్ట్ర సమాజాన్ని సమతుల్యంలో ఉంచే శక్తిసామర్థ్యానికి సంబంధించినది. ఒకవైపు మరాఠాల ఆవేదన నిజమైనదే. వారు సంవత్సరాలుగా సామాజిక, ఆర్థిక న్యాయం కోసం రిజర్వేషన్ డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, ఇప్పటికే ఉన్న ఇతర వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందనే భయం వారిలో వ్యాపిస్తోంది. నాందేడ్ వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రతులను కాల్చివేయడం, నిరసనలు మరింత ముదురుతున్న దానికి సంకేతం.అయితే మరాఠా రిజర్వేషన్ చట్టపరంగా నిలుస్తుందా అన్న ప్రశ్న ఇంకా మిగిలే ఉంది. గతంలో సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై నిర్ణయించిన పరిమితి (50%) దాటకుండా ఉండాలన్న నిబంధన ఉంది. ఈ సవాళ్ల దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చర్యలు న్యాయపరమైన పరీక్షను తట్టుకోగలవా అన్నది ఒక కీలక ప్రశ్నగా మారింది.రాజకీయపరంగా ఈ ఆందోళన అన్ని పార్టీలకు సవాలుగా మారింది. ఎన్నికల ముందు మరాఠా%-%ఇతర వెనుకబడిన వర్గాల ఓటు బ్యాంకు విభజన అనివార్యం అవుతుందన్న అంచనాలు విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. జరాంగే గారి హెచ్చరిక "ఒకవేళ మోసం చేస్తే రాజకీయ నాయకులను ఎన్నికల్లో తుడిచిపెట్టేస్తాం"'ప్రజలలో పెరుగుతున్న అసహనాన్ని ప్రతిబింబిస్తోంది.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన రాజకీయ పార్టీల ముందున్న మార్గం క్లిష్టమైనదైనా స్పష్టంగా ఉంది. ఒకవైపు చట్టపరమైన బలమైన మార్గదర్శకత్వం తీసుకువచ్చి, మరాఠా%-%ఇతర వెనుకబడిన వర్గాల ప్రయోజనాలను సమన్వయం చేయాలి. మరోవైపు, వర్గాల మధ్య నిజాయితీతో కూడిన సంభాషణకు వేదికలు సృష్టించాలి. విద్య, ఉపాధి, వ్యవసాయం రంగాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి సామాజిక అసమానతలను తగ్గించాలి.ఈ సమస్యను కేవలం తక్షణ నిర్ణయాలతో కాకుండా, దీర్ఘకాల దృష్టితో పరిష్కరించాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్లు మాత్రమే సమాజ అభివృద్ధికి సరిపోవుబీ ఆర్థిక స్వావలంబన, అవకాశాల సమాన విభజన, సామాజిక న్యాయం సమతుల్యంగా కొనసాగితేనే స్థిరమైన పరిష్కారం లభిస్తుంది.ఈ సందర్భంలో రాజకీయ పార్టీల పాత్ర అత్యంత కీలకం. తాత్కాలిక ఓటు లాభాల కోసం ఒక వర్గానికి వాగ్దానాలు చేసి, మరొక వర్గాన్ని విస్మరించడం కాకుండా, సమగ్ర దృక్కోణంతో నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ నాయకులు సమస్యను విభజన కాదని, సామరస్యానికి వేదికగా మలచగలరా అన్నదే వారి నాయకత్వ సామర్థ్యానికి అసలు అంచనా.జరాంగే యొక్క ఆందోళన ఒక మలుపు. దానిని సవాల్గా కాక, ఒక అవకాశంగా తీసుకుని రాష్ట్ర రాజకీయ పక్షాలు సమతుల్య మార్గం అన్వేషించాలి. సమాజాన్ని విభజించే నిర్ణయాలు కాకుండా, సమగ్ర అభివృద్ధికి దారి చూపే విధానాలు మాత్రమే మహారాష్ట్ర భవిష్యత్తును స్థిరపరుస్తాయి

## మంగళగిరి: రైతుల కోసం అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ..!

మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి రైతుల సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు..!

ఎరువుల బ్లాక్ మార్కెట్, గిట్టుబాటు ధరల పై చంద్రబాబు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు

ఎమ్మెల్సీ.మురుగుడు.హనుమంతరావు.





అక్షర విజేత మంగళగిరి: అన్నదాత పోస్టర్ ను ఆదివారం ఉదయం మంగళగిరి ఆత్మకూరు బైపాస్ రోడ్డు నందు గల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్ ను నియోజవర్గ ఇన్చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంతరావు.ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో వేమారెడ్డి మాట్లాడుతూ.సెప్టెంబర్ 9న మంగళగిరి నియోజకవర్గ నుండి రైతులు అందరూ తెనాలి రామలింగేశ్వరపేట లోని %కా%-1 కన్వెన్షన్ హాల్ వద్ద నుండి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం చేరుకుని వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. యూరియా లేక రైతుల పడుతున్న ఇబ్బందులు పంటకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న రైతుల సమస్యలపై ఈ అన్నదాత కార్యక్రమం. ఈకార్యక్రమానికి నియోజవర్గంలోని మూడు మండలాలు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఎరువులు లేక యూరియా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రబాబు రైతుల గురించి పట్టించుకోకుండా ఎరువులు అందుబాటులో ఉన్నయి అంటూ చెబుతున్నారు ఇది సరైన పద్ధతి కాదు ఎరువులు, యూరియా అందుబాటులో ఉంటే రైతులు ఎందుకు.ఆందోళన,చేస్తారు.చంద్రబాబు ఇప్పటికైనా ఆలోచించాలి మీకు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందో అర్థం కావడం లేదు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రేపు జరగబోయే అన్నదాత పోరు కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి రైతు తెనాలిలో జరిగే అన్నదాత పోరు కార్యక్రమం పాల్గొనాలని,కోరారు.ఈకార్యక్రమంలో నియోజవర్గ రైతు విభాగ అధ్యక్షులు రుక్మాంగారెడ్డి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ మంగళగిరి రూరల్ అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ దుగ్గిరాల అధ్యక్షులు శివ గోపయ్య నియోజవర్గ ఎస్టీ సెల్ విభాగ అధ్యక్షులు దుర్గా నాయక్ నియోజవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు భీమిరెడ్డి శరన్ కుమార్ రెడ్డి జిల్లా నాయకులు మల్లవరపు సుధారాణి, ఈదులుముడి దేవిడ్ రాజ్, ఊట్ల పాల శ్రీనివాసురావు, ధనుంజయ్ తదితరుల విభాగ అధ్యక్షులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళగిరి: రైతుల కోసం అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ..!

మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి రైతుల సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు..!

ఎరువుల బ్లాక్ మార్కెట్, గిట్టుబాటు ధరల పై చంద్రబాబు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు

ఎమ్మెల్సీ.మురుగుడు.హనుమంతరావు.





అక్షర విజేత మంగళగిరి: అన్నదాత పోస్టర్ ను ఆదివారం ఉదయం మంగళగిరి ఆత్మకూరు బైపాస్ రోడ్డు నందు గల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్ ను నియోజవర్గ ఇన్చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంతరావు.ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో వేమారెడ్డి మాట్లాడుతూ.సెప్టెంబర్ 9న మంగళగిరి నియోజకవర్గ నుండి రైతులు అందరూ తెనాలి రామలింగేశ్వరపేట లోని -1 కన్వెన్షన్ హాల్ వద్ద నుండి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం చేరుకుని వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. యూరియా లేక రైతుల పడుతున్న ఇబ్బందులు పంటకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న రైతుల సమస్యలపై ఈ అన్నదాత కార్యక్రమం. ఈకార్యక్రమానికి నియోజవర్గంలోని మూడు మండలాలు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఎరువులు లేక యూరియా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రబాబు రైతుల గురించి పట్టించుకోకుండా ఎరువులు అందుబాటులో ఉన్నయి అంటూ చెబుతున్నారు ఇది సరైన పద్ధతి కాదు ఎరువులు, యూరియా అందుబాటులో ఉంటే రైతులు ఎందుకు.ఆందోళన,చేస్తారు.చంద్రబాబు ఇప్పటికైనా ఆలోచించాలి మీకు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందో అర్థం కావడం లేదు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రేపు జరగబోయే అన్నదాత పోరు కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి రైతు తెనాలిలో జరిగే అన్నదాత పోరు కార్యక్రమం పాల్గొనాలని,కోరారు.ఈకార్యక్రమంలో నియోజవర్గ రైతు విభాగ అధ్యక్షులు రుక్మాంగారెడ్డి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ మంగళగిరి రూరల్ అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ దుగ్గిరాల అధ్యక్షులు శివ గోపయ్య నియోజవర్గ ఎస్టీ సెల్ విభాగ అధ్యక్షులు దుర్గా నాయక్ నియోజవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు భీమిరెడ్డి శరన్ కుమార్ రెడ్డి జిల్లా నాయకులు మల్లవరపు సుధారాణి, ఈదులుముడి దేవిడ్ రాజ్, ఊట్ల పాల శ్రీనివాసురావు, ధనుంజయ్ తదితరుల విభాగ అధ్యక్షులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి లో సంఘ శతాబ్ది ఉత్సవాలు



అక్షర విజేత జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి లో ప్రపంచ శాంతి, సమృద్ధి కోసం, సామ్య రస్యసతో కూడిన సంఘటిత హిందూ సమాజ నిర్మాణం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్).. కృషి చేస్తున్నదని... జంగారెడ్డిగూడెం ఖండ ఆర్ఎస్ఎస్ కార్యవాహ ఎన్ వెంకటస్వామి అన్నారు. నేడు జీలుగుమిల్లి మండల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయం నందు జరిగిన సమావేశంలో అతిధిగా పాల్గొని, మాట్లాడినారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, శీలవంతమైన సమర్థవంతమైన దేశంగా భారతదేశాన్ని పరమ వైభవ్ స్థితికి తీసుకెళ్లడానికి, అవగాహన కలిగించడానికి... రాబోయే రోజుల్లో... విస్తరణ, హిందూ సమ్మేళనాలు, సత్సంగల్ ద్వారా హిందువుల్లో చైతన్యానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధన రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పశువులేటి కృష్ణమోహన్, చాత్రాతి ప్రసాద్, గుడ్ల రాంబాబు,,పీవీ సుబ్బారెడ్డి, రేపాక గోపాలం, బొంతు రామకృష్ణ, కక్కిరాల అప్పారావు, మేకల శ్రీను, గడ్డం రామకృష్ణ, టీ సర్వేశ్వరరావు, దుర్గారావు, క క్కిరాల మురళి, మంచినీళ్ళ శ్రీనివాసు, కోలా లక్ష్మణ్, కే మోహన్ రావు, కోరుకొండ రామ కృష్ణ, కొడవటి సత్యనారాయణ, నల్లపు సోమరాజు కంపా టి రాంచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.

## గర్ల్స్ హైస్కూల్లో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన.....

529 మందికి ఉద్యోగ నియమిక పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ దివ్య.







అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం నిరుద్యోగ యువత కలసాకారమయింది.ఒకే రోజు 529 మందికి ఉద్యోగాలు.ఇదే రికార్డు. ఆశల పల్లకిలో విహరించిన నిరుద్యోగ యువతీ యువకులు జాక్ పాట్ పట్టినట్టే.ప్రభుత్వ విఫ్ యనమల విజన్ భలే ఫలితాలు అందిస్తుంది.గ్రామీణ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన వైపు తీసుకెళ్ళాలన్న లక్ష్యంతో వరుసగా మేడమ్ యనమల దివ్య జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తుంటే కార్పోరేట్ దిగ్గజాలు మేము సైతం అంటూ ఎమ్మెల్యే యనమల దివ్య లక్ష్య సాధనలో తమ తోడ్పాటు అందిస్తున్నారు.ఇవాళ వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కు మూడు మండలాల నుంచి 786 అ్యర్థులు ఇంటర్వ్యూ లకు హాజరైయ్యారు వీరిలో 529 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించారు. వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ నైపుణ్యాన్ని పెంపొంది ఓచుకుని భవిష్యత్ కు బాటలు పర్చుకోవాలని సూచించారు తన ఆహ్వానం మేరకు జాబ్ మేళాకు వచ్చి గ్రామీణులకు ఉపాధి చూపించిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.మరో వైపు ఉద్యోగాలు సంపాదించిన యువత తమకు ఉపాధి ఎమ్మెల్యే యనమల దివ్య పుణ్యఫలం మే నని అన్నారు.కార్యక్రమంలో యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్ ఇనుగంటి సత్యనారాయణ, నార్ల భువన సుందరి,కుసుమంచి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో బైపాస్పై రైతుల నిరసన





అక్షర విజేత చిలకలూరిపేట : పిడుగురాళ్ల నుంచి వాడరేవువరకు నిర్మిస్తున్న హైవే, రోడ్డు విస్తరణ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని నిరసిస్తూ చిలకలూరిపేట బైపాస్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు బైక్ ర్యాలీగా వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, భూములు ఇచ్చిన రైతులకు మాత్రం ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో కలిసి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.బొప్పూడి నుంచి పసుమర్రు గ్రామాల మధ్య రహదారిపై నిరసన తెలిపిన రైతులు, అనంతరం వింజనంపాడు వెళ్లే మార్గంలో రోడ్డుపై బైఠాయించి బైపాస్ పనులు చేపట్టేవారు వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యంతో పాటు, తెలుగుదేశం రైతు విభాగం నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్ర రావు, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, గుంటు హరిబాబు, నవతరం పార్టీ మహిళా నాయకురాలు షేక్ షమ్మీ, బత్తుల దానయ్య, బత్తుల శివ, మరియు బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు పాల్గొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.పిడుగురాళ్ల నుంచి వాడరేవువరకు నిర్మిస్తున్న హైవే, రోడ్డు విస్తరణ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని నిరసిస్తూ చిలకలూరిపేట బైపాస్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు బైక్ ర్యాలీగా వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, భూములు ఇచ్చిన రైతులకు మాత్రం ఇప్పటికీ డబ్బులు చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో కలిసి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.బొప్పూడి నుంచి పసుమర్రు గ్రామాల మధ్య రహదారిపై నిరసన తెలిపిన రైతులు, అనంతరం వింజనంపాడు వెళ్లే మార్గంలో రోడ్డుపై బైఠాయించి బైపాస్ పనులు చేపట్టేవారు వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యంతో పాటు, తెలుగుదేశం రైతు విభాగం నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్ర రావు, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, గుంటు హరిబాబు, నవతరం పార్టీ మహిళా నాయకురాలు షేక్ షమ్మీ, బత్తుల దానయ్య, బత్తుల శివ, మరియు బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు పాల్గొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## వైద్య విద్యను జగన్ వ్యాపార వస్తువుగా మార్చారు ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట : - ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని జగన్, మెడికల్ కాలేజీలు కట్టానంటే ప్రజలు నమ్ముతారా ప్రత్తిపాటి "తన పాలనలో వైద్య విద్యను జగన్ వ్యాపార వస్తువుగా మార్చారు. ప్రకృతి వనరులు, ప్రభుత్వ ఆస్తులు అమ్మినట్టే మెడికల్ సీట్లు అంగడి సరుకుగా మార్చిన ఘనుడు జగన్. భావివైద్యుల బంగారు భవిష్యత్తును తన అవినీతికి పణంగా పెట్టిన డబ్బుమనిషి. కళాశాలలు నిర్మించకుండా, వసతులు లేకుండా మొక్కుబడిగా ప్రారంభించి వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడానికి జగన్ ఆరాటపడ్డారు. రాష్ట్రప్రభుత్వం నుంచి రూపాయి విడుదల చేయకుండా కాలేజీలు ఎలా నిర్మించారో జగన్ చెప్పాలి. నిధులు ఇవ్వకుండా 17 మెడికల్ కాలేజీలు తానే కట్టించినట్టు, రాష్ట్రానికి కొత్తగా వైద్యవిద్యను పరిచయం చేసినట్టు దుష్ప్రచారం చేసుకోవడం జగన్ లాంటి అవకాశవాదికే చెల్లింది. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని వారు మెడికల్ కాలేజీలు కట్టారంటే ప్రజలు నమ్ముతారా? జగన్ ఎగనామం పెట్టిన రూ.4,300 కోట్ల బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించింది నిజం కాదా? అబద్ధమనే బురదలో పెరిగిన అవినీతి చెట్టుకు కాసిన పిచ్చికాయ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఆ కాయ విషం రుచిచూసే ఐదేళ్లపాటు ఏపీ ప్రజలు నరకయాతన పడ్డారు. ఒక వైద్యుడి కొడుకుగా పుట్టి ... వైద్యవిద్యను నిర్లక్ష్యం చేసినందుకు జగన్ నిజంగా సిగ్గుపడాలి. రాష్ట్ర వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించి, ప్రభుత్వ వైద్యాన్ని నీరుగార్చి, కల్తీమద్యంతో పేదల ఉసురు తీసిన పాపం జగన్ కుటుంబాన్ని తరతరాలు వెంటాడుతుంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## యువ నాయకులు చరణ్ తేజకు పురోహితులు ప్రత్యేక పూజలు

### మూడు లడ్డూలను సొంతం చేసుకున్న చరణ్ తేజ



అక్షర విజేత చిలకలూరిపేట :చిలకలూరిపేట పట్టణంలోని వార్డు 25, జగు పాలెం వినాయక పందిరి వద్ద జరిగిన గణపతి లడ్డు వేలంలో మండలనేని చరణ్ తేజ మూడు లడ్డూలను దక్కించుకున్నారు. లడ్డుల వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఈ మూడు లడ్డూలను సొంతం చేసుకున్న చిలకలూరిపేట జనసేన నియోజకవర్గ యువ నాయకులు చరణ్ తేజను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగపాలెంలో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా యువ నాయకులు చరణ్ తేజకు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. చరణ్ తేజ సాధించిన విజయాన్ని స్థానికులు అభినందించారు. ఈ వేడుకలో పాల్గొన్నవారందరికీ యువ నాయకులుచరణ్ తేజ కృతజ్ఞతలు తెలిపారు.

## కాకినాడ జిల్లాకు సత్య లింగ నాయక్ పేరు పెట్టాలని

## యనమలకు మత్స్యకారుల సంఘం వినతి పత్రం అందజజేత....



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తేటగుంట టిడిపి కార్యాలయంలోకాకినాడ జిల్లా కు సత్య లింగ నాయక్ పేరు పెట్టాలన్న మత్స్య కారు సంఘాల డిమాండ్ పై తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సానుకూలంగా స్పందించారు. ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన మత్స్య కార సంఘం నాయకులు జిల్లాకు సత్యలింగ నాయక్ పేరు పెట్టాలని వినతి పత్రం అందజేశారు మత్స్యకార నేతల వినతిపై స్పందించిన యనమల వీరి అభ్యర్థన సముచితమే అన్నారు. సత్యలింగ నాయక్ విదేశీ వ్యాపారాల ద్వారా సమపార్జించిన సంపదను పేద ప్రజల కోసం హెచ్చించారని,ఎం.ఎస్.ఎన్ చారిటిబుల్ ట్రస్ట్ ను స్థాపించి దానికి 1400 ఎకరాల వరకు భూములను దానం చేసిన వ్యక్తి నాయక్ అన్నారు.ఎంఎఎన్ చార్టీస్ ద్వారా విద్యా ప్రదాతగా నిలిచిన వ్యక్తిగా గోదావరి జిల్లాలకు సత్యలింగ నాయక్ చిరస్మరణీయుడని అటువంటి వ్యక్తి పేరును కాకినాడ జిల్లాకు పెట్టాలని మత్స్య కారుల డిమాండ్ ను పరిశీలించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరతానని యనమల హామీ ఇచ్చారు . మత్స్య కార సంఘం ప్రతినిధులు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కు కూడ వినతి పత్రం అందజేశారు.

## పోలవరం జడ్పిటిసి కలుం హేమ కుమారిని

## ఘనంగా సత్కరించిన బుట్టాయిగూడెం సర్పంచులు





అక్షర విజేత / బుట్టాయగూడెం: పోలవరం మండల జడ్పిటిసి కలుం హేమ కుమారిని బుట్టాయిగూడెం మండలం లోని 14 గ్రామపంచాయతీ సర్పంచ్ లు జడ్పిటిసి ని కలసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో త్రివేణి సంగమం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజా రమణ ఆధ్వర్యంలో దివంగత నేత తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుమీద అవార్డును పోలవరం జడ్పిటిసి కలుం హేమ కుమారికి ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని వారు తెలియజేశారు. అనంతరం హేమ కుమారి దంపతులను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలం నుండి వచ్చిన సర్పంచులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలి.

### ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్.



అక్షర విజేత / బుట్టాయగూడెం: బుట్టాయిగూడెం మండలం మర్రిగూడెం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు కొమరం వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివాసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ మరియు జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ లో ఏలూరు జిల్లా షెడ్యూల్ ప్రాంత ఆదివాసీ లకు తీవ్రమైన అన్యాయం చేసిందని, షెడ్యూల్ ప్రాంతాన్ని మైదాన ప్రాంత జిల్లాతో కలపటం వల్ల ఏజెన్సీ చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను ఎన్నికల్లో విజయం సాధిస్తే రంపచోడవరం కేంద్రంగా మరొక ఆదివాసి జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణ పరిపాలనా సౌలభ్యం మరియు ఆ ప్రాంతా అభివృద్ధి కోసం చేస్తున్నందున రాష్ట్రంలో మొత్తం షెడ్యూల్ ప్రాంతాన్ని మూడు జిల్లాలుగా చేయాలని ఇప్పటికే ఉన్న మన్యం జిల్లా, ఏ ఎస్ ఆర్ పాడేరు జిల్లాలతో పాటు రంపచోడవరం కేంద్రంగా మరో ఆదివాసి జిల్లాని ఏర్పాటు చేసి పోలవరం మరియు రంపచోడవరం నియోజకవర్గాల షెడ్యూల్ ప్రాంతాన్ని, పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలు , విలీన మండలాలు మరియు ఆ ప్రాంతానికి ఆనుకొని ఉన్న మైదాన ప్రాంతాల మండలాలలోని ఆదివాసి గ్రామాలను కలుపుతూ ప్రత్యేక ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం గంగరాజు, జిల్లా కార్యదర్శి కోర్స నాగేశ్వరరావు, కుంజా రమేష్, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు తెల్లం లక్ష్మణరావు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు రవ్వా బసవరాజు, ప్రధాన కార్యదర్శి పోడియం కొవ్వాదయ్య, జీలమల్లి మండల ప్రధాన కార్యదర్శి కోర్స తులసిరావు కార్యదర్శి రాంబాబు, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, మర్రిగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటరాజుగారి బీడులో

# రూ.30 కోట్ల పంచాయితీ పబ్లిక్ స్థలం పాయె

### 92 సెంట్ల పబ్లిక్ స్థలానికి రామ్ రామ్ పాడిన రాజాధిరాజా !

### సర్వే నెంబర్ 106లో

### 12 ఎకరాల లే ఔట్లో

### 100 ప్లాట్లు ఏర్పాటు

### పంచాయతీకి కేటాయించిన పబ్లిక్ స్థలం ఎటు వెళ్లిపోయిందో

### పట్టించుకోని పాలకులు

### ప్రేక్షక పాత్రలో పాలనాధికారులు





అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట : స్థానిక పంచాయతీలో ఆక్రమిత పబ్లిక్ స్థలాల మాయాజాలం పాపాల చిట్టాలో తాజాగా స్థానిక రాజుగారి బీడు లేఅవుట్లో 30 కోట్ల రూపాయల విలువ గల మరో 92 సెంట్ల స్థలం చేరిపోయినట్లు తెలుస్తోంది. 1980 ప్రాంతంలో పెద్ద మొత్తంలో వేసిన ఈ లేఔట్ లో దివాణంగారి జమానా నుంచి 92 సెంట్లు పంచాయతీ పబ్లిక్ స్థలం దర్జాగా దారి మళ్లి పోయినట్లు పట్టణ వాసుల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజాధిరాజా రాజ, మార్తాండ గండర బీర దివాణాలు అప్పట్లో పంచాయతీకి జమ కట్టవలసిన 92 సెంట్ల పబ్లిక్ స్థలానికి దర్జాగా రామ్ రామ్ పడినట్లు ఈ తరం పట్టణవాసులు అదే పనిగా చెప్పుకుంటున్నారు. అప్పట్లో ఈ నియోజకవర్గం తంగేడు రాజుల రాచరక పాలనలో ఉండడం, దానికి తోడు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరించడంతో ఆ కాలం ఆ ప్రభువులకు ఎదురు చెప్పే నాదుడే కరువవడంతో ఈ లేఔట్ లో పంచాయతీకి రావలసిన 92 సెంట్లు



పబ్లిక్ స్థలం కూడా చేజారిపోవడంతో పట్టణవాసులు చింతనకు లోనవుతున్నారు. ఆ స్థలం ఎటు వెళ్లిపోయిందో కూడా పాలకులు పట్టించుకోక పోవడం,ప్రేక్షక పాత్రలో పాలనాధికారులు వ్యవహరించడం పట్ల సర్వత్రా పట్టణ వాసుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఈ లేఅవుట్ కథా కమామిషుకు సంబంధించి అసలు విషయానికొస్తే, పట్టణంలో పెద్ద పేరుగాంచిన రాజుగారి బీడులో సాగి సీతారామరాజు పేరుతో సర్వే నెంబర్ 176లో 13.57 ఎకరాల విస్తీర్ణం ఉండగా,అందులో పార్ట్ అంటే 12 ఎకరాలకు పిఆర్ టి నెంబర్ 17 72 తో 1980 ప్రాంతంలో సుమారు 100 ప్లాట్లతో పంచాయితీ లేఅవుట్ ఆమోదించినట్లు తెలుస్తోంది. అయితే ఈ లే అవుట్ కు సంబంధించి పంచాయతీకి రావలసిన పది శాతం పబ్లిక్ స్థలం అంటే 1.20 ఎకరాల స్థలం ఇవ్వవలసి ఉంది. అప్పట్లో లేఅవుట్ యజమాని సదరు పంచాయితీకి ఈ స్థలాన్ని అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయలేనప్పటికీ ప్రస్తుతం ఉన్న జిల్లా పరిషత్ అతిధి గృహానికి సుమారు 28 సెంట్లు, అలాగే దాని పక్కన ఉన్న కోసు స్థలం సుమారు 32 సెంట్లు సహా ఈ లేఅవుట్ వెనుక బాగాన్న పంచాయతీకి ఇవ్వవలసిన ప్రాప్తి మేరకు మిగతా 60 సెంట్లు పబ్లిక్ స్థలాన్ని కేటాం ఋంచినట్లు తలపండిన పట్టణ పెద్దల నుంచి వివిధ రకాలైన కథనాలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పంచాయతీ కేటాయించిన 32 సెంట్లు కోసు స్థలంలో మొదట్లో ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి ద్వారా రాకపోకలు సాగించే ప్రయాణికులు సేద తీరేందుకు వీలుగా ఆహ్లాదంగా ఉండేందుకు వీలుగా ఇక్కడ పంచాయతీకి కేటాయించిన పబ్లిక్ స్థలంలో సుందరమైన పార్కు కట్టాలని తంగేడి రాజులు అనుకునే వారని పూర్వీకుల సంభాషనలు బట్టి తెలుస్తోంది. కాగా అప్పట్లో పంచాయితీ సేవకులు రాజాధిరాజా రాజ మార్తాండ గండర బీర దివాణాలను ఈ స్థలం అడిగే ధైర్యం లేక మిన్న కుండడంతో ఈ స్థలాన్ని గత 15 ఏళ్ల క్రితం అమ్మేసుకోవడంతో చివరకు ఈ స్థలం కూడా చేజారిపోయినట్లు పట్టణవాసులు దిగులు పడుతున్నారు. ఇక ఇందులో పంచాయతీకి ఇవ్వవలసిన మిగతా 60 సెంట్ల పబ్లిక్ స్థలం దివణాలు ఎక్కడ కేటాయించారో, అది ఎటు వెళ్లి పోయిందో ఏమో భూతద్దం పెట్టి గాలించిన కానరాని పరిస్థితి నెలకొన్నదంటే మన పంచాయతీ పెద్దలు,పాలకుల భావజాలాలు ఎలా ఉన్నాయో ఈ కథ విన్నవారికెవరికైనా అర్థం కాక తప్పదు. ఇందులో పంచాయతీ కేటాయించిన 32 సెంట్ల పబ్లిక్ స్థలం విలువ నేడు ఒక గజం ధర 1.50 లక్షలు ఉండగా గత 15 ఏళ్ల క్రితమే ఈ స్థలాన్ని యజమాని అప్పట్లో తెగ నమ్ముకుని ఇక్కడ నుంచి పలాయనం చిత్తగించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పంచాయతీకి ఇవ్వవలసిన 92 సెంట్లు స్థలాన్ని అయితే ఆ రాజ మార్తాండ ఇవ్వలేకపోయారే గాని పట్టణ వాసులకు మాత్రం ఇక్కడి రాజుగారి బీడులో శ్రీ సాగి సీతారామరాజు స్మారకార్థంగా నిలువెత్తు ఆర్చి మాత్రం కట్టించి ఈ దారిన వచ్చిపోయే పట్టణ ప్రజలకు నజరానాగా ఇచ్చినట్లు పట్టణవాసులు చెప్పుకుంటున్నారు. ఈ లేఔట్ కు సంబంధించి పంచాయతీకి రావలసిన 92 సెంట్లు పబ్లిక్ స్థలాన్ని నాలుగు దశాబ్దాలు గడిచినా పంచాయితీ పాలకులు, పరిపాలన అధికారులు మాట వరసకైనా తమ స్థలం ఎక్కడ కేటాయించారని సంబంధిత లేఅవుట్ యజమాని వద్ద పెద్దవి విప్పక పోవడం పట్ల పట్టణ వాసులు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు వినికిడి. ఈ ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి పంచాయతీ పెద్దన్నలు,అధికారులలో ఎలాగూ ధైర్య సాహసాలు కానురానందున మన పేట నియోజకవర్గం పుట్టింటి ఆడపడుచు, రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనితమ్మ అయినా ఈ వ్యవహారంపై దృష్టి సారించి పంచాయతీకి రావలసిన 92 సెంట్లు పబ్లిక్ స్థలాన్ని సాధించి చేరుస్తారన్న పుట్టెడు ఆశలతో పట్టణవాసులు ఎదురుచూస్తున్నారు. దీనిపై హెూంమంత్రి అనిత ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం !

# భారత్-అమెరికాలది ప్రత్యేక బంధం

### నరేంద్ర మోదీ గొప్ప ప్రధానిఆయన ఇప్పుడు చేస్తున్న పనులేనచ్చట్లేదు: ట్రంప్

### అమెరికా అధ్యక్షుడి సానుకూల దృక్పథం అభినందనీయం: మోదీ



దిల్లీ: చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకుపోయిందని శుక్రవారం విమర్శలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని గంటల్లోనే స్వరం మార్చారు. శనివారం ఆయన వైట్‌హౌస్‌లో మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. ఆయన గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినేనని, అయితే ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులు తనకు నచ్చడం లేదని అన్నారు. చైనాకు భారత్ దగ్గరవ్వడానికి ఎవరు కారణమని అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. "రష్యా నుంచి అధిక స్థాయిలో చమురు కొనుగోలు చేయడం నాకు చాలా నిరాశ కలిగించింది. అది వాళ్లు(భారత్) తెలుసుకోవాలి. అందుకే 50% సుంకాలు విధించాను. అయితే మోదీతో నాకు సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన చాలా గొప్ప వ్యక్తి" అని ప్రశంసించారు. నిన్న మొన్నటివరకు భారత్‌పై తీవ్రంగా విమర్శలు చేసిన ట్రంప్ ఒక్కసారిగా సానుకూల వ్యాఖ్యలు చేయడం గమనార్హం. వైట్‌హౌస్‌లో శనివారం ఈ వ్యాఖ్యలు చేసేముందు కూడా ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని, అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని అన్నారు.

**ఇరు దేశాలది వ్యూహాత్మక భాగస్వామ్యం: మోదీ**

ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ట్రంప్ భావాలను భారత్, అమెరికా సంబంధాలపై ఆయన సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నానని అన్నారు. రెండు దేశాల మధ్య భవిష్యత్తు వైపు సాగే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలపై విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ కూడా మాట్లాడారు. అమెరికాతో భాగస్వామ్యానికి మోదీ అధిక ప్రాధాన్యతనిస్తారని వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో ఆయనకు బలమైన వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయన్నారు.

**ఉక్రెయిన్ యుద్ధం ఆపడం నా వల్ల కావడం లేదు: ట్రంప్**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం సులభమనుకున్నానని, కానీ అది అత్యంత క్లిష్టమైన ఘర్షణ అని ట్రంప్ పేర్కొన్నారు. "గత 7 నెలల కాలంలో 7 అతిపెద్ద యుద్ధాలను ఆపాను. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ అనుకున్నారు. కానీ నేను రెండు గంటల్లోనే దాన్ని ముగించాను. 35-37 ఏళ్లుగా జరుగుతున్న సుదీర్ఘ యుద్ధాలనూ ఆపేశాను. పుతిన్‌తో నాకు స్నేహబంధం ఉంది. అందువల్ల మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా తేలికనుకున్నా. కానీ అదంత సులభం కాదు" అని పేర్కొన్నారు.

# మహా కూటమిలోకి మరో రెండు పార్టీలు.. సీట్ల సర్దుబాటుపై తర్జనభర్జన



ఇంటర్నెట్‌డెస్క్: బిహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంది. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార, విపక్ష కూటమి పార్టీల్లో సీట్ల పంపకాలపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. తాజాగా విపక్ష మహా కూటమిలోకి మరో 2 పార్టీలు వచ్చి చేరాయి. హేమంత్ సోరేన్ నేతృత్వంలోని ఝార?ండ్ ముక్తి మోర్చా, పసుపతి పరాస్ నేతృత్వంలోని ఎల్‌జేపీ మహాకూటమిలోకి రావడంతో సీట్ల సర్దుబాటు మరింత క్లిష్టం కానుంది. ప్రస్తుతం మహా కూటమిలో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ , కాంగ్రెస్ , సీపీఎం, సీపీఎంఎల్ సహా 6 పార్టీలు ఉన్నాయి. తాజాగా చేరిన పార్టీలతో కలిసి మొత్తం 8 పార్టీలు మొత్తం 243 సీట్లను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు అధికార ఎన్డీయే కూటమిలోనూ సీట్ల పంపిణీపై మల్లగుల్లాలు కొనసాగుతున్నాయి. చిరాగ్ పాసవాన్, జితన్ రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహా అధిక సీట్లను డిమాండ్ చేస్తున్నారు.పసుపతి పరాస్ (ఎల్‌జేపీ)ను ఉపయోగించి.. పాసవాన్ వర్గానికి చెందిన ఓట్లను విడగొట్టాలని మహాకూటమి భావిస్తోంది. ప్రత్యేకించి పాసవాన్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న ఖగారియా ప్రాంతంలో గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. చాలా ఏళ్ల నుంచి పసుపతి పరాస్ ఖగారియాలోని అలౌలీ నియోజకవర్గం నుంచి విజయం సాధిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి ఎల్‌జేపీ పరాస్ వర్గానికి రెండు లేదా మూడు సీట్లు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు హాజీపూర్ నుంచి పరాస్‌ను బరిలోకి దించితే.. పాసవాన్ ఓట్లను విడగొట్టవచ్చని కూటమి నేతలు భావిస్తున్నారు.

జైల్లో లైబ్రరీ క్లర్క్‌గా ప్రజ్వల్ రేవణ్ణ.. జీతం ఎంతంటే?

ఝార?ండ్ ప్రభుత్వంలో కాంగ్రెస్, ఆర్జేడీ భాగస్వాములుగా ఉన్నందున బిహార్‌లో ఆ పార్టీకి కనీసం ఒక్క సీటైనా కేటాయించాల్సిన అవసరం ఉంది. బంకా, ముంగర్, భాగల్పూర్ స్థానాల్లో ఏదో ఒక సీటును జేఎంఎంకు కేటాయించే అవకాశం ఉంది. 2020 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీట్ల సర్దుబాటును పరిశీలిస్తే.. ఆర్జేడీ 144 స్థానాల్లో బరిలోకి దిగి 75 చోట్ల విజయం సాధించింది. మరోవైపు కాంగ్రెస్ 70 స్థానాలకు గానూ 19 చోట్ల గెలుపొందింది. సీపీఐ-ఎంఎల్ 19 నియోజకవర్గాల్లో పోటీ చేసి 12 చోట్ల గెలుపు బావుటా ఎగురవేసింది. సీపీఎం, సీపీఐ వరుసగా 4, 6 స్థానాల్లో పోటీ చేసి చెరో రెండు చోట్ల విజయం సాధించాయి. గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని, కూటమిలోని అన్ని పార్టీలకు సమన్యాయం జరిగేలా సీట్లను పంపిణీ చేసేందుకు కూటమి నేతలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు.

## కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గా నియమితులైన భావన శ్రీనివాస్



అక్షర విజేత ఆలమూరు : డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం లో పార్టీ లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు ఇటీవలే కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గా నియమితులైన భావన శ్రీను నీ అభినందించిన ఎమ్మెల్యే బండారు.తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ కూడా కార్యకర్తలకు అండగా ఉంటుంది అని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను తెలుగు దేశం పార్టీ ఎప్పటికీ మరువదు అని అన్నారు.పార్టీ ఎప్పుడు పార్టీ అండగా ఉంటుంది అని కష్టానికి తగ్గ ప్రతిఫలం ఉంటుందని అన్నారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన భావన శ్రీను నీ కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గా నియమించడమే కాకుండా ఉన్నత స్థాయి పదవులకు వెళ్లాలని బండారు సత్యానందరావు అన్నారు,అనంతరం బండారు సంజీవ్ కలిసి భావన శ్రీను నీ అభినందించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు భావన శ్రీను కి శుభాకాంక్షలు తెలియజేశారు

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### రేపు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక- పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు,ఐ.ఏ.ఎస్.,



అక్షర విజేత పల్నాడు జిల్లా :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఐ.ఏ.ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి **Meekosam.ap.gov.in** (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 8న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక- ఈనెల 8న సోమవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆర్డిటి మైదానంలో హెూరాహెూరీగా సాగిన క్రికెట్ మ్యాచులు.

యువ క్రీడాకారుల ప్రతిభకు వేదిక... వాజ్పాయ్ స్మారక క్రికెట్.

అటల్ బిహారి వాజ్పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2లో ఉత్కంఠభరిత పోటీలు!

ధర్మవరం ఆర్డిటి మైదానంలో ఘనంగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్.

ఆటగాళ్ల ప్రతిభకు ప్రేక్షకుల హర్షధ్వానాలు... తిలకించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో బుధవారం 15వ రోజు జరిగిన అటల్ బిహారి వాజ్పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఈ టోర్నమెంట్లో భాగంగా జరిగిన మూడు మ్యాచ్లు ప్రేక్షకులకు మంత్ర ముగ్ధులను చేశాయి. స్థానిక యువ క్రికెట్ ఆటగాళ్ల ప్రతిభకు వేదికైన ఈ పోటీల్లో ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. మొదటి మ్యాచ్లో ఫ్రెండ్స్ - లెవెన్స్ మరియు గణేష్ ఫ్రెండ్స్ - లెవెన్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ - లెవెన్స్ జట్టు 105 పరుగులు 2 వికెట్ల నష్టానికి సాధించింది. అనంతరం బరిలోకి దిగిన గణేష్ ఫ్రెండ్స్ - లెవెన్స్ జట్టు 106 పరుగులు 5 వికెట్ల నష్టానికి సాధించి, 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో శ్రేష్ఠ ప్రదర్శన కనబరిచిన షేక్ హుస్సేన్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రెండవ మ్యాచ్లో నాయక్ వారియర్స్ మరియు లక్ష్మీ నరసింహా - లెవెన్స్ జట్లు తలపడగా, నాయక్ వారియర్స్ జట్టు 90 పరుగులు 7 వికెట్ల నష్టానికి సాధించింది. అనంతరం లక్ష్మీ నరసింహా - లెవెన్స్ జట్టు లక్ష్యాన్ని కేవలం 4 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసి, 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్లో అద్భుత ఆల్రౌండ్ ప్రదర్శన చేసిన దివాకర్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి దక్కింది. మూడవ మ్యాచ్లో బసంపల్లి టీమ్ మరియు కొండకమర్ల సూపర్ కింగ్స్ జట్ల మధ్య ఆసక్తికర పోటీ జరిగింది. బసంపల్లి జట్టు 95 పరుగులు 8 వికెట్ల నష్టానికి సాధించగా, కొండకమర్ల సూపర్ కింగ్స్ జట్టు 99 పరుగులు 3 వికెట్ల నష్టానికి సాధించి, 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రసాద్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. జరిగిన మూడు మ్యాచ్లలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను గెలుచుకున్న షేక్ హుస్సేన్, దివాకర్, ప్రసాద్లకు బీజేపీ నాయకులు మరియు సీనియర్ క్రికెట్ ఆటగాళ్లు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ జ్ఞాపికలను అందజేశారు. ఈ టోర్నమెంట్ స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తోందని, అటల్ బిహారి వాజ్పాయ్ స్మారకంగా నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు ప్రతి ఏడాది మరింత విస్తృత స్థాయిలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, కోచ్ పృధ్వి, కోచ్ రాజశేఖర్, బత్తలపల్లి బిజెపి మండల అధ్యక్షులు భాస్కర్, సీనియర్ ప్లేయర్ విశ్వనాథ్, దంపెట్ల వెంకటేష్, తిరుపతయ్య, పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చట్ట విరుద్ధం.

బాల్య వివాహ నిర్మూలన బాలల హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సు.

కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహ నిర్మూలన కోసం అవగాహన.

బాల్యవివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి.....ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్ ప్రమీల... సిడిపిఓ లక్ష్మి.





ధర్మవరం : ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల యందు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి లక్ష్మీ జిల్లా బాలల పరిరక్షణ విభాగం మురళీధర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల నందు విద్యార్థులకు బాలల హక్కులు మరియు పరిరక్షణ మరియు బాల్యవివాహాల వలన జరిగే నష్టాలు (ముఖ్యముగా ఆరోగ్యపరంగా, సామాజికపరంగా, ఆర్థిక పరంగా) క్లుప్తంగా వివరించడం జరిగినది. బాల్య వివాహ నిర్మూలన వ్యవస్థలు అత్యవసర సమాచారం కొరకు సంప్రదించాల్సిన ఫోను నెంబర్లు 1098,100,181 గురించి అవగాహన కల్పించటమైనది. పరిసరాలు పరిశుభ్రత, చదువు యొక్క ప్రాముఖ్యత తెలియ పరచడం, చివరగా పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తో కలసి బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరి బాధ్యతగా ఒక ప్రతిజ్ఞను చేయించడం జరిగినది. పాఠశాలలో ప్రభుత్వం వారి ఆదేశానుసారం సఖి గ్రూపులను ఏర్పాటు చేసి ఒక సోషల్ టీచర్ ను నోడల్ టీచర్ గా ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీమతి లక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ పీ ఓ మురళీధర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ కళ, శ్రీ ఆనంద్ సోషల్ వర్కర్ మహిళ పోలీస్ నందిని మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి ఆధ్వర్యంలో....

# యువతకు ఉచిత బ్యాంక్ శిక్షణ.

సత్యకుమార్ యాదవ్ ప్రోత్సాహంతో ధర్మవరం యువతకు బ్యాంకింగ్ శిక్షణ

ధర్మవరం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం.

"ఉద్యోగం దాకా ఉచిత శిక్షణ!" %-% ధర్మవరం యువతకు శుభవార్త

"బ్యాంక్ ఆఫీసర్ అవ్వాలనుకుంటున్నారా?" %-% ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

"జాబ్ హంట్ కి ఎండ్" %-% ఉచిత బ్యాంకింగ్ శిక్షణతో విజయవంతమైన భవిష్యత్తు.

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు.






ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలోని డిగ్రీ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనలతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్, నంద్యాలలో ప్రత్యేక ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. బ్యాంకింగ్ రంగంలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలను కల్పించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేకమంది నిరుద్యోగ యువతను విజయవంతమైన బ్యాంకు అధికారులుగా తీర్చిదిద్దిన శ్రీ గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ ద్వారా ఈ శిక్షణ అందించబడనుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 16వ తేదీన ఒక ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. ఆ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, ఉద్యోగం సాధించే వరకు వారికి ఉచిత భోజన, వసతి, మరియు ప్రొఫెషనల్ శిక్షణ అందించనున్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కోరారు. ఈ శిక్షణ ద్వారా స్థానిక యువతకు ఉన్నతమైన జ్ఞానం, నైపుణ్యం, మరియు బ్యాంకింగ్ రంగంలో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం మరియు ప్రవేశ పరీక్షలో పాల్గొనడానికి మల్లికార్జున (79982 56789), నరేంద్ర (94904 42576) నంబర్లను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# భారత క్రీడాకారులుగా ఎదగాలి

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, : క్రీడాస్ఫూర్తితోఆటలుఆడాలని భవిష్యత్తుకాలంలో భారత క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐఏఎస్ సూచించారు.స్థానిక ఆర్ డి టి స్టేడియంలో బుధవారం ఉదయం జరిగిన ఏ సి ఏ అండర్ - 19 క్రికెట్ టోర్నీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్ర ప్రెసిడెంట్ వర్సెస్ బరోడాజట్లమధ్యనిర్వహించిన మ్యాచ్ కు టాస్ ద్వారా టోర్నీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టీంల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రీడాకారులనుఉద్దేశించి మాట్లాడుతూ అనంత వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో భవిష్యత్తుభారతదేశక్రీడాకారులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి . ఐఏఎస్ పిలుపునిచ్చారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఏసీఏ అండర్- 19 క్రికెట్ టోర్నమెంట్

**ప్రారంభించడం తనకుఎంతో సంతోషంగా ఉందన్నారు.**

అన్ని క్రీడలకు అనంతపూర్ ఆర్ డి టి చాలా గర్వకారణం అని కొనియాడారు. అనంతపురం వేదికగా దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీని విజయ వంతంగాగతఏడాదినిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. క్రీడాకారులకు ఈ టోర్నీ ఎంతో దోహదం చేస్తుందని తమ క్రీడా ప్రతిభ పటావాలతో రాణించడం ద్వారా భవిష్యత్తు క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతో అవకాశాలు ఉంటాయన్నారు. అండర్ 19 క్రీడా పోటీలు భవిష్యత్తును మలుపు తిప్పే క్రీడా పోటీలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్రికెట్ తో తనకు చాలా అనుబంధం ఉందని అంతేగాక తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని తాను కూడా విజయవాడ వేదికగా జరిగిన ఐఎఎస్ క్రికెట్ లీగ్ పోటీలలో తమ జట్టు విజేతగా నిలిచిందన్నారు. క్రీడాకారులకు ఇదో మంచి అవకాశమని ఇందులో బాగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు .ప్రస్తుత తరుణంలో యువతతో పాటు ఇతరులు కూడా క్రీలా పట్ల ఆసక్తి కలిగి ఉండిఆయా క్రీడల నైపుణ్యాలను పెంపొందించు కోవాలనిజిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. యువత దురవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. క్రీడల నుంచే గెలుపు ఓటముల గురించి యువతకు తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమ లింగారెడ్డి, ఏ సి ఏ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అచ్యుతారావు, సెలెక్టర్ లీలా మోహన్ రెడ్డి, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, మాజీ రంజీ ప్లేయర్ సురేష్, మాజీ కార్యదర్శులు రామలింగారెడ్డి, డిఆర్ ప్రసన్న ఎడిసిఎ నెంబర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, విజయ్ కుమార్, మొహమ్మద్ రఫీ, సర్దార్ డిసిసిఐ లెవెల్ టు కోచ్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు కమలాకర్ నాయుడు ,కోచ్ లు ఆర్ కుమార్ నరేష్ ఆర్ ప్రవీణ్ , ఇనాయకుల్లా మ్యాచ్ అఫీషియల్స్ అన్సర్, ఖాన్ ,సాయిరాం, సుదర్శన్, అక్కులన్న పాల్గొన్నారు.

# మోడీ ,చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ సమిష్టి కృషితోనే ఏపీలో వైసీపీకి 11 సీట్లు పరిమితం

వైసీపీ ప్రభుత్వ హయాంలో కూల్చివేతలు తప్ప ఎలాంటి అభివృద్ధి లేదు.

మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీలో సుపరిపాలన.

ఏపీలో మరో 20 ఏళ్లు కూటమి పాలన ఉంటుందనే విశ్వాసం ఉంచి

కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.



కొత్తచెరువు : నరేంద్ర మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సమిష్టి నాయకత్వంతోనే ఆంధ్ర ప్రదేశ్ లో వైసిపి 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కూల్చివేతల తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని తెలిపారు. ఈ కూటమి పార్టీల నాయకుల సమిష్టి కృషితో ఆంధ్ర ప్రదేశ్లో ఒక మంచి ప్రభుత్వం ఏర్పడి సమగ్ర అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. మరో 20 ఏళ్లు ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందనే విశ్వాసం ఈ రాష్ట్ర ప్రజలకు ,మా కూటమి పార్టీల కార్యకర్తలకు ఎంతో నమ్మకం ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2000 ఉన్న పెన్షన్ను 3000 రూపాయలు పెంచడానికి సుమారు 5 ఏళ్ల కాలం తీసుకున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమలు లేక ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్ర ఆర్థిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే 3000 ఉన్న పెన్షన్ను ఒకేసారి 4వేలకు పెంచారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పటికీ జగన్ ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్లో సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో దిగ్విజయంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఏటా 13 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ 8700 కోట్ల రూపాయలు ఆయా విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.కూటమి పార్టీల ఐక్యతా,సమన్వయంతో అందరం సమిష్టిగా ముందుకు వెళ్తూ పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదామని కూటమి పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కేశపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులను ఫోన్ ద్వారా వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కూటమి పార్టీల సమిష్టి నాయకత్వంతో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా బిజెపి జనసేన టిడిపి సహకారంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా పనిచేసే నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో బిజెపి జనసేనకు సముచిత స్థానం కల్పించామని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో టిడిపి జనసేన, బిజెపి పార్టీలుగా కాకుండా ఒకే కుటుంబ సభ్యులుగా ఒక అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి ఎంతో సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడదామని పిలుపునిచ్చారు. అనంతరం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన గుత్తి బాబయ్య ను మరియు పాలక వర్గ సభ్యులు కేశప్ప , రామకృష్ణ చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన సత్యనారాయణ కు కేశపురం సహకార సొసైటీ బ్యాంకు ద్వారా మృతుడు సతీమణి ప్రతిభకు రూ. 2 లక్షల ఆర్థిక ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బ్యాంకు సీఈవో ప్రతాపరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ , రాష్ట్ర సాగునీటి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ,కొత్తచెరువు టిడిపి మండల కన్వీనర్లు రామకృష్ణ ,వలిపి శ్రీనివాసులు , టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , సింగల్ విండో అధ్యక్షులు హరిప్రసాద్ ,చెన్న కృష్ణ , గోపాల్ రెడ్డి , శంకరప్ప, ముమ్మినేని వెంకటరాముడు,ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ, సాగునీటి సంఘం అధ్యక్షులు సంజీవ రాయుడు, అశ్వర్థప్ప ,నవీన్ కుమార్, బిజెపి నాయకులు ధర్మతేజ జనసేన మండల కన్వీనర్ జయరాం ,శ్రీనివాసులు, టిడిపి నాయకులు చింతా దామోదర్, పూల గోవర్ధన్ తలారి పెద్దన్న , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఒక చరిత్ర, హామీలు అమలు ఇంకో చరిత్ర

అందుకే సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభ

ప్రభుత్వ విప్ కాల్వ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో సభా స్థలికి భూమి పూజ

కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత మూడు పార్టీల కీలక నాయకులు, ఎమ్మెల్యేలు



అనంతపురం : రాష్ట్రంలో 164 స్థానాలతో అధికారంలో రావడం ఒక చరిత్ర అయితే 15 నెలల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇంకో చరిత్ర అని.. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి, పరిటాల శ్రీరామ్ అన్నారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభను అనంతపురంలో జరగనుండగా ఇందుకు సంబంధించిన సభాస్థలికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నేతలు రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు, కూటమి పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 15 నెలల్లో 5 కీలక హామీలు నెరవేర్చమన్నారు. ఇంకో హామీ నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో నెరవేర్చిన హామీలను ఏడాది గడవకముందే నెరవేర్చడం అన్నది అత్యంత సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. జగన్ విధ్వంసకర పాలనలో పది లక్షల కోట్లు అప్పులు మిగిల్చిపోతే.. దానిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఊహించని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మరో 15 సంవత్సరాలు ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు కూడా భావిస్తున్నారన్నారు. 15 నెలల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అందుకే ప్రజలంతా సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటున్నారన్నారు. ఈనెల 10న బహిరంగ సభ నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164 మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మొత్తం 3.50లక్షల మంది ఈ సభకు హాజరయ్యేలా ప్రణాళికలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోందన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చి.. ఆ సంతోషాన్ని పంచుకునేందుకు సక్సెస్ మీట్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గతంలో మూడు పార్టీ కలిసి మంచి విజయాన్ని సాధించామని.. ఇప్పుడు హామీల అమలుపై మేమంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ పండుగలో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు పార్టీల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మరోవైపు టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్టుగా మా పార్టీలు కలిసి సుపరిపాలన అందిస్తామని.. ఇప్పుడు చెప్పిన ప్రకారమే అది చేసి చూపిస్తున్నామన్నారు. మరో 15ఏళ్ల పాటు ఈ ఐక్యత ఉంటుందని.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళీధర్, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, మాజీ ఎంపీ సైపుల్లా, టిడిపి రాష్ట్ర నాయకులు ఆలం నరసానాయుడు, సింగవరం రవి, జిరయతి గౌస్ మోద్దిన్, టిడిపి జిల్లా నాయకులు సరిపూటి రమణ, కోణంకి గంగారం, సుధాకర్ యాదవ్, ఫిరోజ్ అహ్మద్, రాజారావు, సరళ, కుంచెపు వెంకటేష్, దలవాయి వెంకటనారాయణ, సంగా తేజస్విని టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షాదీ మహల్ నిర్మించండి.. పాఠశాలలో సమస్యలు తీర్చండి

ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తులు

ముస్లిం నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన శ్రీరామ్

బాలికల జడ్పీ హైస్కూల్ ని సందర్శించిన శ్రీరామ్

విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు కృషి చేస్తానన్న శ్రీరామ్



ధర్మవరం : ధర్మవరం పట్టణంలో మైనార్టీల కోసం షాదీ మహల్ నిర్మించాలని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ కు ముస్లిం నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న శ్రీరామ్ ను పట్టణానికి చెందిన పలువురు ముస్లింలు కలిశారు. పోతుకుంట వద్ద మైనార్టీలకు ఉన్న స్థలంలో షాదీ మహల్ నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన శ్రీరామ్ స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడ షాదీ మహల్ నిర్మాణానికి అవసరమైన పరిస్థితుల గురించి ఆరా తీశారు. త్వరలోనే ఎంపీ పార్థసారథిని కలుద్దామని హామీ ఇచ్చారు. ఎంపీ ఫండ్స్ ద్వారా షాదీ మహల్ నిర్మించేందుకు కృషి చేస్తానని శ్రీరామ్ వారికి హామీ ఇచ్చారు. కచ్చితంగా మైనార్టీల పక్షాన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు పట్టణంలోని జి.వి.ఇ. జడ్పీ హైస్కూల్ సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకురాగా.. ఆయన నేరుగా పాఠశాలకు వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా అక్కడ గతంలో సభా వేదిక నిర్మించగా... అందులోకి రాగి చెట్టు ఊడలు దిగి కూలేందుకు సిద్ధంగా ఉందని ఉపాధ్యాయులు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే రెండు గదులు కూడా పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయన్నారు. వంట చేసేందుకు సరైన సౌకర్యాలు కూడా లేవని శ్రీరామ్ కు తెలిపారు. వాటన్నింటిని స్వయంగా శ్రీరామ్ పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. గదుల మరమ్మతులు, నూతన గదుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో 617 మంది విద్యార్థులు ఉన్నారని.. ఇటీవల చాలామంది విద్యార్థినుల హాజరు శాతం తగ్గుతోందన్నారు. దీనికి వారి కుటుంబ పరిస్థితులు కూడా ఒక కారణం కావచ్చు అని ప్రధానోపాధ్యాయురాలు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అయితే విద్యార్థినుల హాజరు శాతం తగ్గడానికి అసలైన కారణాలు గురించి తెలుసుకోవాలని సూచించారు. అవసరమైతే వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే, తన మాతృమూర్తి పరిటాల సునీత కూడా ధర్మవరంలోనే చదివారన్నారు. ఆ రోజుల్లో సౌకర్యాలు సరిగా లేక ఆమె ఉన్నత చదువులు చదువుకోలేకపోయారన్నారు. అలాంటి పరిస్థితి గురించి కూడా వివరించే విధంగా స్వయంగా పరిటాల సునీతను కూడా పాఠశాలకు ఆహ్వానించి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. విద్యార్థినులు కచ్చితంగా ఉన్నత చదువులు చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు.....

## చెడు కొలెస్ట్రాల్?తో బాధపడుతున్నారా?
## ఇవి తింటే తగ్గుతాయంటున్న అధ్యయనాలు!

సైలెంట్ కిల్లర్?గా అధిక కొలెస్ట్రాల్
- వీటిని ఆహారంలో చేర్చుకుని చెక్ పెట్టొచ్చట!




కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో మనం తినే ఆహారం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాయామం ద్వారా కొంతవరకు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోగలిగినప్పటికీ, ఆహారపు అలవాట్లను మార్చుకోకపోతే దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉండలేమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో శరీరంలో చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించుకోవడానికి ఎలాంటి ఆహారపు పదార్థాలను తీసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం? అవకాడో : అవకాడో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు పదార్థం, మొక్కల సమ్మేళనాలు ఉంటాయని తెలిపారు. అవకాడోలు ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని, ఇది ఆరోగ్యకరమైన గుండెకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. గింజలు : బాదం, వాల్ నట్స్, వేరుశెనగ, ఇతర గింజలు తినడం వల్ల గుండెకు మంచిదని నిపుణులు చెబుతున్నారు. రోజుకు 2 ఔన్సుల గింజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్? 5 శాతం వరకు తగ్గించుకోవచ్చనని, గుండెను రక్షించే అదనపు పోషకాలను కలిగి ఉంటాయని అధ్యయనంలో తేలింది.


### డబుల్ చిన్?తో ఇబ్బంది పడుతున్నారా?
### - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

సోయాబీన్స్ : సోయాబీన్స్, వాటితో తయారు చేసిన ఆహారాలు, టోఫు, సోయా పాలు వంటివి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆరు వారాల పాటు రోజుకు సుమారు 25 గ్రాముల సోయా ప్రోటీన్ తీసుకోవడం వల్ల %ాణూ% స్థాయిలు 3 నుంచి 4 శాతం తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది. బెర్రీలు : ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు. వీటిలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుందని, కొలెస్ట్రాల్ లేదా అనారోగ్యకరమైన సంతృప్త కొవ్వు ఉండదని పేర్కొన్నారు. పండ్లు, ముఖ్యంగా బెర్రీలు తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుందని, గుండె ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తుందని తెలిపారు.

### చెడు కొలెస్ట్రాల్ తగ్గించే ఆహారం

ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు : ఈ ప్రత్యేక కొవ్వులు , ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంతో పాటు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా గుండె లయ సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనంలో పేర్కొంది. సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి చేపలను వారానికి రెండుసార్లు తినడం వల్ల బాడీలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ : రోజూ సుమారు ఒకటిన్నర కప్పుల ఓట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ అనేది కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని వివరించారు.

### చెడు కొలెస్ట్రాల్ తగ్గించే బాదం



ఆలివ్ ఆయిల్ : ఇందులో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి, ముఖ్యంగా ఒలీక్ యాసిడ్. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయంటున్నారు. ఈ నూనెతో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం తగ్గుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. స్టెరాల్స్, స్టానాల్స్ : ఇవి సహజంగా లభించే మొక్కల సమ్మేళనాలు. ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి పండ్లు, కూరగాయలు, గింజలు, నూనెలు, తృణధాన్యాలు వంటి అనేక ఆహారాలలో సహజంగా లభిస్తాయని, వీటిని వనస్పతి, గ్రానోలా బార్లు నుంచి నారింజ రసం, చాక్లెట్ లాంటి ఉత్పత్తుల్లో కూడా చేర్చుతారని వివరించారు. ఈ క్రమంలో రోజుకు 2 గ్రాముల ప్లాంట్ స్టెరాల్స్ లేదా స్టానాల్స్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ దాదాపు 10% తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## షుగర్ పేషెంట్స్?కు అలర్ట్??

డయాబెటిస్ ఉన్నవాళ్లు ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దంటున్న వైద్యులు





డయాబెటిస్ శరీరంలోని అన్ని అవయవాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. కళ్ల దగ్గరి నుంచి పాదాల వరకూ అన్నింటినీ దెబ్బతీస్తుంది. చాలా మందిలో పాదాల మీద పుండ్లు ఏర్పడటం గమనిస్తుంటాం. ఇవి మానకుండా మరింత వేధిస్తుంటాయి. ఈ కారణంగా దేశంలో ఏటా సుమారు లక్ష మందికి వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి వస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజురోజుకీ డయాబెటిస్ పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి వారి సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉండటం మరింత ఆందోళనకరమని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ పరిస్థితి ఎదురుకాకుండా ఉండేదుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్ గల వారిలో సుమారు 15-20 శాతం మందికి పాదాల మీద పుండ్లు ఏర్పడే ముప్పు పొంచి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది వీటిని నిర్లక్ష్యం చేయటం, పుండ్లు పెద్దగా అయ్యేంత వరకూ డాక్టర్‌ను సంప్రదించకపోవటం పెద్ద సమస్యగా మారుతుందంటున్నారు. దీంతో పుండ్లకు చికిత్స చేయటం కష్టంగా మారి, కొన్ని సందర్భాల్లో పాదాలు తొలగించాల్సిన పరిస్థితికి దారి తీస్తోందని చెబుతున్నారు. మిగతా దేశాలతో పోలిస్తే ఇలాంటి దుస్థితి మన దేశంలో ఎక్కువగా ఉండటం గమనార్హం. ఒకసారి వేళ్లో, పాదమో తొలగించినంత మాత్రాన సమస్య అంతటితో ఆగిపోలేదు. చాలా మందికి మరోసారి తొలగించాల్సిన అవసరం మూడు రెట్లు పెరుగుతుండటం ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. డయాబెటిస్ పుండ్లు తొలుత మానినవారితో పోలిస్తే వేళ్లు, పాదాలు తొలగించిన వారిలో అన్ని కారణాలతో మరణించే ముప్పు ఎక్కువగానే ఉంటోందని నిపుణులు వెల్లడిస్తున్నారు. అందుకే తొలిదశలోనే పుండ్లను గుర్తించి, తగు చికిత్స తీసుకుంటే వేళ్లు, పాదాలు తొలగించటాన్ని చాలావరకూ నివారించుకునే వీలుంటుందని నేషనల్? హెల్త్ ఇన్?స్టిట్యూట్ సూచిస్తుంది.

# అర్ధరాత్రి వరకు నిద్రపోవడం లేదా?
# - పలు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట!

-నిద్రలేమితో ఆందోళన, డిప్రెషన్

నిద్ర విషయంలో కొన్ని నియమాలు తప్పనిసరంటున్న నిపుణులు!



నేటి ఆధునిక కాలంలో ప్రజల జీవన విధానం చాలా వేగంగా మార్పు చెందుతోంది. స్మార్ట్?ఫోన్లు, ల్యాప్?టాప్?ల వినియోగం, పని ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇక ఇలాంటి కారణాల వల్ల చాలా మంది సరైన సమయానికి నిద్రపోలేకపోతున్నారు. ఇలా రాత్రి లేట్?గా నిద్రపోవడం వల్ల ఉదయానికి నీరసం ఆవహిస్తుంది. దీని వల్ల కేవలం అలసట మాత్రమే కాకుండా, శారీరక, మానసిక ఆరోగ్యాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మరి, లేట్?గా నిద్రపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! బరువు పెరగడం : రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం వల్ల కొన్ని గంటలు మాత్రమే నిద్రపోతారని, దీంతో ఆకలిని నియంత్రించే లెప్టిన్, గ్రెలిన్ వంటి హార్మోన్లకు అంతరాయం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అర్ధరాత్రి వేళ అతిగా తినడానికి దారితీస్తుందని, సరైన నిద్ర లేనప్పుడు శరీరం అధిక కేలరీల ఆహారాన్ని కోరుకుంటుందని, దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తులలో నిద్రకు అంతరాయం కలిగించే దీర్ఘకాలిక పరిణామాలలో రక్తపోటు,



డిస్లిపిడెమియా, హృదయ సంబంధ వ్యాధులు, బరువు సంబంధిత సమస్యలు, జీవక్రియ సిండ్రోమ్, టైప్ 2 డయాబెటిస్ వంటివి ఉన్నాయని పేర్కొంది. మూడ్ స్వింగ్స్ : మానసిక స్థితిని నియంత్రించడానికి నిద్ర కీలకమని నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోవడం వల్ల మెదడు విశ్రాంతి తీసుకోదని, దీనివల్ల మానసిక స్థితిలో మార్పులు, కోపం, చిరాకు, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయని వివరిస్తున్నారు. కార్టిసాల్ స్థాయిల మార్పులు : నిద్రలేమి వల్ల కార్టిసాల్ స్థాయిలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం ఒత్తిడిని నిర్వహించే శరీర సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటున్నారు. ఒత్తిడి, పేలవమైన నిద్ర ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటుందని, ఇది జ్ఞాపకశక్తి, అభిజ్ఞా పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని తెలుపుతున్నారు.

### ఏకాగ్రత లోపం

ఏకాగ్రత లోపం : నిద్ర లేకపోవడం వల్ల ఏకాగ్రత దెబ్బతింటుందని, జ్ఞాపకశక్తి తగ్గుతుందని %చీఖ్‌అశీఖుశ్రీ ాాఅఎత్యీుతీఎ శీట వీవఎఅఎఅఅవ% పేర్కొంది. పగటిపూట ఏదైనా పనిపై దృష్టి పెట్టడాన్ని కష్టతరం చేస్తుందని, దీంతో సమర్థవంతంగా చేయలేరని పేర్కొంటున్నారు. రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం వల్ల ఏకాగ్రత, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వల్ల తప్పులు చేసే అవకాశం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. అలసట, బద్ధకం : రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోతే, ఉదయం లేచినప్పుడు అలసిపోయినట్లు, నీరసంగా అనిపిస్తుందంటున్నారు. దీంతో రోజంతా చురుకుగా ఉండలేరని వివరిస్తున్నారు. చర్మ సమస్యలు : నిద్రలేమి వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు, చర్మం పాలిపోవడం, నిగారింపు కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. గట్?పై ప్రభావం : నిద్ర లేమి గట్?ను ప్రభావితం చేస్తుందని, ఆలస్యంగా నిద్రపోవడం శరీర హార్మోన్ల సమతుల్యత, గట్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. తక్కువ నిద్ర మెలటోనిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లను నియంత్రిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ కనీసం 7 నుంచి 8 గంటల పాటు నాణ్యమైన నిద్రను పొందడం చాలా అవసరం అని నిపుణులు చెబుతున్నారు. రాత్రి 9 నుంచి 10 గంటల మధ్యలో నిద్రకు ఉపక్రమించడం మంచిదని సూచిస్తున్నారు. సరైన నిద్ర జీవక్రియ, రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కేసీఆర్ తెలంగాణ ఎమోషన్



కాళేశ్వరంపై కాంగ్రెస్ దర్యాప్తు ముగిసింది. ఇక ఇప్పుడు బీజేపీ వంతు వచ్చింది. లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న రేవంత్‌రెడ్డికి, తను నియమించిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో అందుకు తగిన ఆధారాలేవీ దొరకనట్టున్నాయి. అందుకే, అవినీతి ఆరోపణలపై దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. అయితే, బీజేపీ అధికారంలోకి వచ్చాక సీబీఐ విశ్వసనీయత దెబ్బతిన్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నేతల పైకి కేంద్రంలోని బీజేపీ ఎగదోస్తుందని రాహుల్ గాంధీ పదే పదే ఆరోపిస్తున్నారు. కానీ, అదే పార్టీ నుంచి సీఎం అయిన రేవంత్ మాత్రం విచిత్రంగా రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తుపైన ఉన్న అడ్డంకులను ఎత్తివేశారు. మరి ఆయన బీజేపీతో ఏం ఒప్పందం చేసుకున్నారో ఏమో! ఘోష్ కమిషన్ నివేదికలో ప్రపంచం బద్దలయ్యే విషయం ఉన్నదని, ప్రజలకు ఆ వాస్తవాలు తెలియాలని, కేసీఆర్ అవినీతిని అసెంబ్లీ సాక్షిగా ప్రజల ముందు పెడుతామని ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి.. ఆ కమిషన్‌పై చర్చను మాత్రం అసెంబ్లీలో అర్ధరాత్రి చేపట్టారు. నిజంగా వారు ఆరోపించినట్టే లక్ష కోట్ల అవినీతి జరిగి ఉంటే, దొంగచాటుగా అర్ధరాత్రి చర్చ ఎందుకు పెట్టారు? అర్ధరాత్రి దర్యాప్తును సీబీఐకి ఎందుకు అప్పగించారు? అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తానని అహర్నిశలు అడ్డగోలుగా శ్రమిస్తున్న రేవంత్‌రెడ్డి కుట్ర రాజకీయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కేసీఆర్ రైతుబంధు. ఆడపిల్లలకు మేనమామ. ముసలివాళ్లకు కొన్న కొడుకు. సబ్బండవర్ణాల సంక్షేమాన్ని కాంక్షించినవాడు. గోదావరి నీళ్లను ఎదురెక్కించి తెలంగాణను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు. కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక వ్యవస్థను నిలబెట్టినవాడు. కేసీఆర్ అంటేనే ఓ ఎమోషన్. అది రాజకీయాలకతీతమైనది. ప్రతీ ఒక్క తెలంగాణ పౌరుడి గుండెల్లో కేసీఆర్ ఉన్నారు. ఆ ఎమోషన్‌ను అవినీతి బురద జల్లడం ద్వారా తెలంగాణ ప్రజల నుంచి దూరం చేద్దామనుకుంటున్న రేవంత్ కుటిల బుద్ధిని తెలంగాణ సమాజమంతా గుర్తించాలి. రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ఊపిరిగా, తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసిన కేసీఆర్‌కు ఈ కపట నాటకాల వేల తెలంగాణ పౌరులుగా మనమంతా మద్దతుగా నిలబడాలి. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఎన్నికల క్షేత్రంలోనే తిప్పికొట్టాలి. మళ్లీ మన తెలంగాణను బాగుచేసుకోవాలి. ఇదే తక్షణ కర్తవ్యం.

# చైనా- ఇండియా మైత్రీ బంధం..



ప్రపంచ రాజకీయ వాతావరణం వేగంగా మారిపోతున్న తరుణంలో, ఆసియాలోని రెండు అతిపెద్ద దేశాలైన భారతదేశం, చైనాల మధ్య సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ.. ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోడీ చైనాలో పర్యటించడం విశేషం. గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి.

### వాణిజ్య బంధానికి కొత్త ఊపు..

షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత్-చైనా సంబంధాల్లో పరస్పర మైత్రి బంధం బలపడడం ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోసం ఆసియా దేశాలు వెతుకుతున్న దారిని ప్రతిబింబిస్తుంది. భారతీయులకు టూరిస్ట్ వీసాలు జారీ చేయడానికి చైనా ముందుకు రావడం, నేరుగా విమాన సర్వీసులను పునరుద్ధరించే ప్రక్రియ మొదలవడం వంటి నిర్ణయాలు పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలకు దోహద పడతాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు సంకీర్ణ ప్రపంచ రాజకీయాల నడుమ భారత్-చైనా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరుస్తున్నాయి.

### వ్యూహాత్మక స్వతంత్రతపై స్పష్టత

ఈ భేటీలో ఒక ముఖ్యమైన అంశం మూడో దేశ జోక్యాన్ని అనుమతించకుండా, పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవాలని ఇరుదేశాల మధ్య అంగీకారం ఏర్పడింది. ఇది భారతదేశం, చైనా రెండూ తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే, పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలన్న ధృఢ సంకల్పానికి సంకేతం. అలాగే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన మరో అంశం, చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశాలు కల్పించడం ద్వారా విద్యుత్ వాహన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. భారతదేశంలో పెరుగుతున్న ఇ-వాహన అవసరాన్ని తీర్చడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించగలదు.

### బ్రిక్స్, ఎస్‌సీఓలో భారత పాత్ర

ఇరుదేశాల మధ్య పునర్నిర్మిత మైత్రి వాతావరణం, భారత్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత బలమైన నాయకత్వాన్ని అందించే అవకాశాన్ని తెలియజేస్తుంది. చైనా నుండి వస్తున్న మద్దతు, భారతదేశం విశ్వవ్యాప్తంగా ప్రభావాన్ని పెంచే అవకాశాలను ప్రసారం చేస్తోంది. పంచశీల సూత్రాల ఆధారంగా ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించగలిగితే ప్రాంతీ య స్థిరత్వానికి దోహదం చేస్తాయి.

ఘర్షణల కన్నా మైత్రి మేలే!

ఈ భేటీ ద్వారా భారత్-చైనా నాయకులు ప్రపంచానికి పంపిన సందేశం స్పష్టమైనది. ఘర్షణల కన్నా మైత్రి మేలని, వ్యత్యాసాల కన్నా సహకారం ప్రధానమని, అనుమానాల కన్నా విశ్వాసం మిన్న అని, శతాబ్దానికి ఒక్కసారి వచ్చే ఈ తరహా అంతర్జాతీయ మలుపులో, ఆసియా దేశాల మధ్య సుస్థిరత, శాంతి, వ్యాపార ప్రయోజనాలు ప్రాధాన్యత పొందాలని కోరుకుంటే, ఇటువంటి నిర్ణయాలు ఒక నూతన దిశను సూచిస్తాయి. భారత్-చైనా మైత్రి బంధం ఇప్పటివరకు అనేక అడ్డంకులు ఎదుర్కొంది. అయితే, ఇప్పుడు ఆ బంధాన్ని భవిష్యత్ తరాల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని మలచాల్సిన సమయం వచ్చింది. రాజకీయాలను పక్కన పెట్టి ప్రజల అవసరాలకు పూరకంగా వ్యవహరించగలిగితే, భారత్-చైనా బంధం కేవలం ద్వైపాక్షికంగా కాక, ప్రపంచ శాంతికి మార్గదర్శకంగా నిలవగలదు.

# అబ్బా.. అతిలోక సుందరిని తలపిస్తున్న నభా నటేష్.. ఫోటోలు వైరల్!



సినిమా ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ సమయంలో మంచి పేరు తెచ్చుకున్న హీరోయిన్లలో నభా నటేష్ కూడా ఒకరు.. ఈ హీరోయిన్ తన అమాయకపు చూపులతో.. అందాలతో సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ ని పెంచుకుంది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా షేర్ చేసిన ఫోటోస్ చూస్తే కుర్రకారు మతి పోవాల్సిందే. పసుపు రంగు చీరలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాయి. ఈ ఫోటోస్ షేర్ చేసిన కొద్ది క్షణాల్లోనే వేలల్లో లైకులు, వందల్లో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. అలా తాజాగా అతిలోక సుందరిని తలపిస్తూ.. పసుపు రంగు చీరలో ఉన్న నభా నటేష్ ఫోటోస్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.. ఎల్లో కలర్ నెట్టెడ్ ఫ్యాబ్రిక్ తో ఉన్న శారీని కట్టుకున్న నభా నటేష్.. స్లీవ్ లెస్ బ్లౌజ్ లో ఉబికి వస్తున్న పరువాలతో కుర్రకారుకి మత్తెక్కిస్తోంది.. ఈ ఫోటోలు చూసిన చాలామంది నెటిజన్లు, ఆమె అభిమానులు ఫైర్ ఎమోజిని షేర్ చేస్తూ చాలా హాట్ గా ఉన్నావంటూ కామెంట్లు పెడుతున్నారు. మరి కొంతమందేమో నువ్వు ఎలా రెడీ అయినా సరే బుట్ట బొమ్మవే.. రోజురోజుకీ నీపై అభిమానం పెరిగిపోతుందని, ఇంకొంతమందేమో ఈ చీరకట్టులో నిన్ను చూస్తే చెమటలు పట్టేస్తు న్నాయ్ అంటూ ఇలా ఎవరి స్టైల్ లో వాళ్లు కామెంట్స్ పెడు తున్నారు.. నభా నటేష్ కెరియర్ విషయానికి వస్తే.. 2015లో కన్నడ ఇండస్ట్రీ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి నభా నటేష్ కన్నడలో రెండు మూడు సినిమాలు చేసి, ఆ తర్వాత సుధీర్ బాబు హీరోగా చేసిన 'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత రవిబాబు డైరెక్షన్లో వచ్చిన ఫాంటసీ కామెడీ 'అదుగో' మూవీలో కూడా నటించింది. కానీ ఈ రెండు సినిమాలు నభా నటేష్ కి కలిసి రాలేదు. ఇక పూరీ జగన్నాధ్ డైరెక్షన్లో రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మూవీతో నభా నటేష్ దశ తిరిగిపోయింది. ఈ సినిమా హిట్ తో నభా నటేష్ కి వరుస ఆఫర్స్ వచ్చాయి. అలా డిస్కో రాజా, సోలో బతికే సో బెటర్ వంటి సినిమాలు



# హీటెక్కించేలా సీరత్ కపూర్ స్టన్నింగ్ లుక్స్





తెలుగు సినీప్రేక్షకులకు సుపరిచితమైన నటి సీరత్ కపూర్, ఇటీవల తన సోషల్ మీడియాలో షేర్ చేసుకున్న కొత్త ఫోటోషూట్‌తో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షించింది. క్లాసిక్ వైట్ గౌన్‌తో పాటు స్టైలిష్ బ్లేజర్ కలయికలో కనిపించిన ఆమె, సంప్రదాయానికి ఆధునికతను జోడించినట్లు అనిపించింది. రెడ్ బ్యాక్‌డ్రాప్ ముందు మరింత మెరిసిన ఈ లుక్, అందంగా, అలాగే బలమైన కాన్ఫిడెన్స్‌ను ప్రతిబింబించేలా ఉంది. సీరత్ కపూర్ మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 2014లో వచ్చిన 'రన్ రాజా రన్'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయింది. ఆ తరువాత టైగర్, కొలంబస్, రాగల 24 గంటల్లో, కృష్ణా అండ్ హిస్ లీలా, వంటి సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా రాజుగారి గది 2లో చేసిన పాత్ర ద్వారా విభిన్నమైన నటనను చూపించగలదని నిరూపించింది. ఇక లేటెస్ట్ గా షేర్ చేసుకున్న ఈ ఫోటోషూట్‌లో సీరత్ కపూర్ మేకప్ నుంచి జ్యువెలరీ వరకు ప్రతి అంశం హైలెట్ అయ్యింది. సింపుల్ గోల్డ్ జ్యువెలరీ, లైట్ మేకప్, కర్లీ హెయిర్‌స్టైల్ కలిపి ఆమె గ్లామరస్ లుక్‌ను మరింత హైలైట్ చేశాయి. ఈ లుక్ వెనుక ఉన్న స్టైలిస్ట్ డిజైనర్ ఈవబెల్ డిజైన్స్ పనితనానికి నెటిజన్లు కూడా మంచి ప్రశంసలు అందజేస్తున్నారు. సినిమాల్లో విభిన్న పాత్రలు చేస్తూ, ఆన్‌స్క్రీన్‌లో యాక్టర్‌గా తనకంటూ స్థానం సంపాదించుకున్న సీరత్ కపూర్, ఆఫ్‌స్క్రీన్‌లో కూడా ఫ్యాషన్‌తో అందరినీ ఆకర్షిస్తోంది. కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ, స్టైల్ స్టేట్మెంట్స్ ఇవ్వడంలో ఆమె ఎప్పుడూ ముందుంటుంది. మొత్తానికి, సీరత్ కపూర్ ఈ కొత్త ఫోటో లుక్, అభిమానులనే కాదు, ఫ్యాషన్ వర్గాల దృష్టినీ ఆకర్షించింది. రాబోయే సినిమాలు, ప్రాజెక్టులపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ సృష్టించిన ఆమె, గ్లామర్‌తో పాటు నటనలో కూడా మరింత బలమైన అడుగులు వేస్తుందని చెప్పొచ్చు. చేసింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ నిఖిల్ హీరోగా చేస్తున్న పాన్ ఇండియా మూవీ 'స్వయంభు' లో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే అభిషేక్ నామా డైరెక్షన్లో వస్తున్న 'నాగబంధం' మూవీలో కూడా నటిస్తోంది. అలా వరుస సినిమాలు చేస్తూనే సోషల్ మీడియాలో హాట్ ఫోటోస్ షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకునే పనిలో పడింది ఈ ముద్దుగుమ్మ.

# నెవ్వర్ బిఫోర్ పాత్రలో ప్రభాస్.. డార్లింగ్ కోసం సందీప్ బిగ్ ప్లాన్




రెబల్ స్టార్ ప్రభాస్-సందీప్ రెడ్డి వంగా మోస్ట్ అవెయిటెడ్ సినిమా స్పిరిట్ త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ కాంబినేషన్ ప్రకటించిన రోజు నుండి ప్రేక్షకులలో అంచనాలను పెంచుతోంది. ఇందులో ప్రభాస్ ఎన్నడూ లేని విధంగా పోలీసు పాత్రలో నటించనున్నారు. దీంతో అంచనలు కూడా ఆ రేంజ్ లో పెరిగిపోతున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మరో ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతుంది. ఈ పోలీసు యాక్షన్ థ్రిల్లర్‌లో ప్రభాస్ ఇంతకు ముందెన్నడూ చూడని లుక్ లో కనిపిస్తాడని సినీ వర్గాల్లో వినిపిస్తున్న మాట. ఈ పాత్ర కోసం ప్రభాస్ ప్రత్యేక లుక్ రెడీ చేసుకుంటున్నారని తెలిసింది. అలాదే దీని కోసం ఫిజికల్ గా కూడా బాగా బరువు తగ్గాడట. అలాగే తన హెయిర్ స్టైల్ కూడా మారినట్లు రీసెంట్ గా ఇంటర్నెట్ లో సర్క్యులేట్ అవుతున్న ఫొటోల్లో కనిపిస్తుంది. అలాగే సాధారణంగా కాకుండా ప్రభాస్ ఈ సినిమాలో కొత్త హెయిర్ స్టైల్, ట్రెండీ ఔట్ ఫిట్ లో కనిపించనున్నారని టాక్. ఈ సినిమాతో సందీప్.. ప్రభాస్ ను తన కంఫర్ట్ జోన్ లో నుంచి బయటకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభాస్ సాధారణంగా ఇంట్రోవర్ట్ అని అందరికీ తెలుసు. అతడు బయట ఆడియో ఫంక్షన్లలో, ఇంటర్వ్యూల్లో కూడా పెద్దగా మాట్లాడడు. షూటింగ్ లోనూ కంఫర్ట్ జోన్ లోనే ఉంటాడని టాక్ ఉంది. కానీ, ఈ సినిమా కోసం సందీప్.. ప్రభాస్ ను పూర్తిగా మార్చేయనున్నారని తెలుస్తోంది. ఆయనను పూర్తిగా తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చి షూటింగ్ జరపనున్నట్లు సమాచారం. ఈ వార్తతో అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. అంతేకాకుండా సందీప్ వంగా తన హీరోల నుండి ఉత్తమ నటనను తీసుకువస్తాడు. గతంలో ఆయన తెరకెక్కించిన విజయ్ దేవరకొండ, షాహిద్ కపూర్, రణ్ బీర్ ల విషయంలో ఇదే జరిగింది. ఆయా హీరోల ఫుల్ యాక్షన్ మోడ్ ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఇక స్పిరిట్ లోనూ ప్రభాస్ కోసం ఇలాంటి పాత్రనే రెడీ చేశారని సమాచారం. ఇది ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇస్తుందని.. చూడడానికి రెండు కళ్లు సరిపోవని అంత గ్రాండ్ గా ప్రభాస్ పాత్రను డిజైన్ చేస్తున్నారని అంటున్నారు. ఇక ఇదే నెలలో స్పిరిట్ పట్టాలెక్కే ఛాన్స్ ఉంది. ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అటు సందీప్ లొకేషన్ల వేటలో ఉన్నారు.

అయితే సినిమా ఈ నెలలోనే ప్రారంభమైనా.. ప్రభాస్ మాత్రం నవంబర్ లో సెట్స్ లో అడుగుపెట్టే ఛాన్స్ ఉంది. ఈ సినిమాలో త్రిప్తి దిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఇంకా నటీనటులకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# బిగ్ బాస్ 9.. ఫైనల్ కంటెస్టెంట్స్ లిస్ట్ ఇదేనా..?




బిగ్ బాస్ హంగామా మరో రెండు రోజుల్లో మొదలు కాబోతుంది. సెప్టెంబర్ 7 ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 స్టార్ట్ అవుతుంది. హోస్ట్ నాగార్జున గ్రాండ్ గా ఈ సీజన్ ని లాన్ చేయబోతున్నారు.

ఈ షోలో పాల్గొనేందుకు ఆల్రెడీ కామన్ మ్యాన్ కు అగ్నిపరీక్ష అంటూ కొన్ని టాస్కులు ఇచ్చారు. వారిలో నుంచి ఎవరు టాప్ 15 కి అదే బిగ్ బాస్ హౌస్ కి వెళ్తారన్నది తెలియాల్సి ఉంది.

ఫైనల్ కంటెస్టెంట్ లిస్ట్.. బిగ్ బాస్ సీజన్ 9 మరో రెండు రోజుల్లో మొదలవుతున్న ఈ టైం లో హౌస్ లోకి వెళ్లే ఫైనల్ కంటెస్టెంట్ లిస్ట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దాదాపు ఇదే లిస్ట్ ఫైనల్ అని అంటున్నారు.

ఒకరిద్దరు తప్ప ఇప్పుడు చెప్పే వారంతా కూడా బిగ్ బాస్ సీజన్ 9 లో పాల్గొంటారని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9 లో సెలబ్రిటీస్ వర్సెస్ కామన్ మ్యాన్ గా ఈ సీజన్ ప్లాన్ చేస్తున్నారు. ఐతే ఈసారి సెలబ్రిటీ కేటగిరిలో ఒకప్పటి హీరోయిన్ ఆషా శైనీ హౌస్ లోకి ఎంట్రీ ఇస్తుంది.

ఆషా శైనీ తో పాటు కన్నడ హీరోయిన్ సంజన గల్రాని కూడా బిగ్ బాస్ సీజన్ 9కి వస్తున్నారు. సీరియల్ యాక్టర్ తనూజ గౌడ, సీరియల్ యాక్టర్ భరణి, జబర్దస్త్ కమెడియన్ ఇమ్మాన్యుయెల్, కమెడియన్ సుమన్ శెట్టి, ఫోక్ సింగర్ కం డ్యాన్సర్ రాము రాథోడ్, డ్యాన్సర్ కం కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ. వీళ్లంతా సెలబ్రిటీ కేటగిరిలో హౌస్ లోకి వెళు న్నట్టు తెలుస్తుంది. కొత్తగా అగ్నిపరీక్ష అంటూ.. బిగ్ బాస్ సీజన్ 9 కోసం కామన్ మ్యాన్ ఎంపిక కొత్తగా అగ్నిపరీక్ష అంటూ ఒక షో నడిపించి అందులోనుంచి ఎంపిక చేశారు.

టాప్ 15 లో నుంచి ఐదుగురికి హౌస్ లోకి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. ఆ ఐదుగురు దాదాపు ఫైనల్ అయినట్టు తెలుస్తుంది. జ్యూరీతో పాటు వారి ఓటింగ్ ప్రకారం హౌస్ లోకి వెళ్లేది ఎవరన్నది తెలుస్తుంది. ఐతే బిగ్ బాస్ సీజన్ 9 కామన్ మ్యాన్ కేటగిరిలో దమ్ము శ్రీజ, మనీష్, హరీష్, ఆర్మీ పవన్ కళ్యాణ్, డీమన్ పవన్ వెళ్తారట. ఐతే డీమాన్ పవన్ ప్లేస్ లో నాగ ప్రశాంత్ అయినా వెళ్లొచ్చని టాక్. సో వాళ్లు 9 వీళ్లు ఫైవ్ ఆర్ సిక్స్ మెంబర్స్ ఫైనల్ గా 15 మెంబర్స్ తో బిగ్ బాస్ సీజన్ 9 మొదలవుతుంది. షో ఈసారి స్టార్ట్ అవ్వకముందే సూపర్ హిట్ వైబ్ వచ్చింది. మరి బిగ్ బాస్ సీజన్ 9 ఎలా ఉంటుందో చూడాలి.

# మూవీ రివ్యూ : లిటిల్ హార్ట్స్

సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్ వీడియోలు చేస్తూ పాపులర్ అయిన కుర్రాడు.. మౌళి. అతను ఓ కీలక పాత్ర చేసిన 'నైంటీస్ మిడిల్ క్లాస్' తనకు మంచి పేరే తెచ్చిపెట్టింది.

## 'లిటిల్ హార్ట్స్' మూవీ రివ్యూ

నటీనటులు: మౌళి- శివాని నగరం- రాజీవ్ కనకాల- అనితా చౌదరి- ఎస్.ఎస్.కాంచి- సత్యకృష్ణ- నిఖిల్ అబ్బూరి తదితరులు సంగీతం: సింజిత్ ఎర్రమిల్లి ఛాయాగ్రహణం: సూర్య బాలాజీ నిర్మాత: ఆదిత్య హాసన్ రచన-దర్శకత్వం: సాయి మార్తాండ్ సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్ వీడియోలు చేస్తూ పాపులర్ అయిన కుర్రాడు.. మౌళి. అతను ఓ కీలక పాత్ర చేసిన 'నైంటీస్ మిడిల్ క్లాస్' తనకు మంచి పేరే తెచ్చిపెట్టింది. ఇప్పుడతను హీరోగా అరంగేట్రం చేశాడు. ఆ చిత్రమే.. లిటిల్ హార్ట్స్. 'నైంటీస్' సిరీస్ దర్శకుడు ఆదిత్య హాసన్ ప్రొడ్యూస్ చేసిన ఈ చిత్రాన్ని కొత్త దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించాడు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ: అఖిల్ (మౌళి) బొటాబొటి మార్కులతో ఇంటర్ పాసైన కుర్రాడు. అతణ్ని సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా చూడాలన్నది తన తండ్రి కల. కానీ అఖిల్ కు చదువు మీద పెద్దగా ఆసక్తి ఉండదు. ఎంసెట్లో ర్యాంకు సంగతి పక్కన పెడితే కనీసం క్వాలిఫై కూడా కాని అతను తండ్రి బలవంతం మీద లాంగ్ టెర్మ్ కోచింగ్ చేరతాడు. అక్కడ అయిష్టంగా చదువు సాగిస్తున్న సమయంలో కాత్యాయని (శివాని నగరం) ప్రేమలో పడతాడు. ఆమె కూడా అతణ్ని ఇష్టపడుతుంది. కాత్యాయని తండ్రి బలవంతం మీద ఎంబీబీఎస్ సీటు కోసం దండయాత్రలు చేస్తుంటుంది కానీ.. ఆమెకూ ఆ చదువు మీద ఆసక్తి ఉండదు. అఖిల్ అంటే కాత్యాయనికి ఇష్టమున్నా.. తనను ప్రేమించడానికి ఓ పెద్ద అడ్డంకి ఉంటుంది. అదేంటి.. దాన్ని దాటి ఇద్దరూ ప్రేమించుకున్నారా.. అదే జరిగితే తల్లిదండ్రులేం చేశారు.. వీరి చదువులెలా సాగాయి.. వీరి జీవితాలు చివరికి ఏ మలుపు తిరిగాయి అన్నది మిగతా కథ.

కథ-కథనం-విశ్లేషణ: గత కొన్నేళ్లలో తెలుగు సినిమాల్లో 'బిందాస్' కథల ఊపు పెరిగింది. వాటిలో కథ మీద బుర్రలు బద్దలు కొట్టేసుకోవడం ఏమీ ఉండదు. చాలా సింపుల్ లైన్ తీసు కుంటారు. ఫన్నీ సిచు వేషన్లు క్రియేట్ చేస్తారు. ట్రెండీ డైలాగులుంటాయి. ఏ పాత్రా సీరియస్ గా అనిపించదు. అన్నీ ఒక సింక్ లో సాగిపోతుంటాయి. అల్లరల్లరి చేస్తుంటాయి. సెంటిమెంట్లు.. ఎమోషన్లకు ఎక్కడా ఛాన్సే ఉండదు. ఎంత సీరియస్ సిచువేషనైనా నవ్వించడమే ధ్యేయంగా సాగుతాయి సన్నివేశాలు. ఇందులో అసలేం స్టోరీ ఉంది?.. సినిమాలో సీరియస్నెస్ ఎక్కడ? పాత్రలు ఇంత ఇరెస్పాన్సిబుల్ గా ఉన్నాయేంటి? అని ప్రశ్నలు రేకెత్తిస్తూనే.. వినోదపు మాయలో అవన్నీ మరిచిపోయేలా చేస్తాయి ఆ చిత్రాలు. ఒక జాతిరత్నాలు.. ఒక మ్యాడ్.. ఒక ఆయ్.. ఒక సింగిల్.. ఈ కోవలో వచ్చిన కొత్త చిత్రమే.. లిటిల్ హార్ట్స్. కొంచెం లోతుగా ఆలోచిస్తే.. సొసైటీ కోణంలో చూస్తే ఇది యువత మీద ఇలాంటి సినిమాలు చూపించే ప్రభావం గురించి కొంచెం ఆందోళన కలుగుతుంది కానీ.. అవన్నీ పక్కన పెట్టి కేవలం ఎంటర్టైన్మెంట్ కోణంలో చూస్తే మాత్రం రెండు గంటల పాటు నాన్ స్టాప్ గా నవ్వుకోవడానికి 'లిటిల్ హార్ట్స్'లో ఢోకా లేదు. సోషల్ మీడియా భాషలో చెప్పాలంటే.. 'లిటిల్ హార్ట్స్' ఇది ఒక 'నిబ్బా-నిబ్బి' సినిమా. ఎంసెట్ లాంగ్ టెర్మ్ కోచింగ్ తీసుకుంటూ.. తల్లిదండ్రులు-టీచర్లకు మస్కా కొట్టి చదువుకోవడం తప్ప అన్నీ చేసే అబ్బాయి-అమ్మాయి మధ్య నడిచే కథను ఇందులో చూపించారు. ఆ వయసులో లవ్వేంటి.. ఇందులో పరిణతి ఏముంటుంది.. ఇలాంటి కథలతో సినిమాలు తీసి ఏం సందేశం ఇస్తారు.. అంటే సమాధానం చెప్పడం కష్టం. కానీ వినడానికి చాలా సాధారణంగా అనిపించే.. అసలు కథే లేదనిపించే పాయింట్ మీద రెండు గంటలకు పైగా బోర్ కొట్టించకుండా కామెడీ పండించిన తీరుకు మాత్రం ఫిదా అవ్వాల్సిందే. సినిమా మొత్తంలో బోరింగ్ అనిపించే ఒక్క సన్నివేశం కూడా ఇందులో లేదు. పాటల్లో సైతం కడుపుబ్బ నవ్వించేలా వాటిని డిజైన్ చేసిన తీరుకు కొత్త దర్శకుడు సాయి మార్తాండ్ ను అభినందించాల్సిందే. ఈ దర్శకుడే కాదు.. హీరో మౌళి కూడా మీమ్స్ బ్యాగ్రౌండ్ నుంచి వచ్చిన వాళ్లే. ఇక 'నైంటీస్' సిరీస్ తో వినోదాన్ని పండించడంలో తనదైన ముద్ర వేసిన ఆదిత్య హాసన్ నిర్మాతగా వీళ్లిద్దరికీ అండగా నిలిచారు. ఈ ముగ్గురూ కలిసి ఈ సోషల్ మీడియా కాలంలో యూత్ అభిరుచులకు తగ్గట్లుగా ప్రతి సన్నివేశాన్నీ వినోదాత్మకంగా మలిచి గిలిగింతలు పెట్టేశారు. 'లిటిల్ హార్ట్స్'లో హీరోయిన్ పుట్టిన రోజుకు ఏం గిఫ్ట్ ఇవ్వాలా అని ఆలోచించి.. ఆమె కోసం తనలోని టాలెంట్లన్నీ బయటపెడుతూ.. హీరో సొంతంగా ఒక వీడియో సాంగ్ రూపొందిస్తాడు. దానికి హీరో.. మ్యూజిక్ డైరెక్టర్.. కొరియోగ్రాఫర్.. అన్నీ అతడే. యువ ప్రేక్షకులకు ఆ ఒక్క పాట.. దానికి అనుబంధంగా వచ్చే సన్నివేశాలు చాలు.. టికెట్ డబ్బులు గిట్టుబాటు అయిపోవడానికి. ఇదొక్కటే కాక సింపుల్ గా.. సిల్లీగా అనిపిస్తూనే ప్రేక్షకుల ముఖాల్లో చిరునవ్వులు చెరగనీయకుండా చేసే బోలెడన్ని సీన్లున్నాయి 'లిటిల్ హార్ట్స్'లో. మామూలుగా కాలేజీ లవ్ స్టోరీల్లో బాగా చదువుకునే అమ్మాయి.. చదువు రాని అబ్బాయి మధ్య కథలు అల్లుతుంటారు. కానీ ఇందులో అబ్బాయి.. అమ్మాయి ఇద్దరూ మొద్దులే కావడం వెరైటీ. ఇలాంటి ఇద్దరి మధ్య పరిచయం.. వారి మధ్య ఆకర్షణ.. అంతలో వారి ఓ అడ్డంకి.. దాన్ని దాటేలోపు తల్లిదండ్రుల వైపు నుంచి వచ్చే అడ్డంకులు.. ఇలా ఒక సగటు టీనేజీ ప్రేమకథలో ఏం చూస్తామో అవే ఇందులోనూ చూస్తాం. కథ పరంగా కొత్తగా ఏమీ ఉండదు. చెప్పుకోదగ్గ ట్విస్టులుండవు. తర్వాతేం జరుగుతుందో అనే క్యూరియాసిటీ ఉండదు. కానీ ఎక్కడా కథ సీరియస్ టోన్లోకి మారకపోవడం.. సిచువేషన్ సీరియస్ అయినా కూడా అందులోనూ వినోదం పండించడానికి ప్రయత్నించడం 'లిటిల్ హార్ట్స్'ను జాలీ రైడ్ గా మారుస్తుంది. ఇటు మౌళి.. అటు హీరో పక్కనుండే ఫ్రెండు.. పోటాపోటీగా ఎంటర్టైన్ చేస్తూ సాగిపోతారు. మిగతా పాత్రలు కూడా వినోదాన్ని పంచడంలో తమ వంతు పాత్ర పోషించాయి. ఎక్కువగా చనిపోయే పాత్రలు వేస్తాడని పేరున్న రాజీవ్ కనకాల సైతం ఇందులో ప్రేక్షకులను నవ్వించాడంటే 'లిటిల్ హార్ట్స్' నడత ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఐతే యువత మీద ఇలాంటి సినిమాలు ఎలాంటి ఇంపాక్ట్ చూపుతాయనే ఆందోళన మాత్రం కొంతమేర 'లిటిల్ హార్ట్స్' రేకెత్తిస్తుంది. వేరే సినిమాలైతే ఓకే కానీ.. ఈ కథ నడిచేదే చదువు చుట్టూ. నీ మనసుకు నచ్చిందే చదవమంటూచిన్న మెసేజ్ జోడించి మేకప్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ.. చాలా వరకు సినిమా ఇరెస్పాన్సిబుల్ వేలోనే నడుస్తుంది. దీన్ని మనసుకు తీసుకోకుంటే మాత్రం 'లిటిల్ హార్ట్స్' ఒక జాలీ రైడే.




నటీనటులు: మౌళి అంటే చాలామందికి ఇప్పటికీ మీమరే. చిన్న వయసులోనే ఎంతో క్రియేటివ్ గా చేసిన వీడియోలతో ఆకట్టుకున్న ఈ కుర్రాడు.. తాను నటించిన తొలి ఫీచర్ ఫిలింలో ఇచ్చిన పెర్ఫామెన్స్ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఎక్కడా హీరో అనిపించడు కానీ.. ఈ సినిమాను భుజాల మీద మోసింది అతనే. అతను కనిపిస్తే చాలు.. ప్రేక్షకుల ముఖాల్లో నవ్వు పులుముకుంటుంది. అంతగా తన నటనతో.. హావభావాలతో అతను అలరించాడు. ఒక ఇరెస్పాన్సిబుల్ ఇంటర్ నిబ్బా అంటే ఇలాగే ఉంటాడు అనిపించేలా ఆ పాత్రలో అతను భలేగా ఒదిగిపోయాడు. హీరోయిన్ శివాని నగరం కూడా తన పాత్రకు బాగా సూటయింది. బాగా పెర్ఫామ్ చేసింది. ప్రోమోలు చూసి మౌళి పక్కన ఈ అమ్మాయి పెద్దగా ఉన్నట్లుందే అనుకుంటాం. కానీ కథ పరంగా అది బాగానే కుదిరింది. రాజీవ్ కనకాల.. ఎస్.ఎస్.కాంచి తండ్రుల పాత్రలో బాగా చేశారు. నవ్వించారు. సత్యకృష్ణ.. అనిత చౌదరి కూడా ఆకట్టుకున్నారు. హీరో ఫ్రెండుగా నటించిన కొత్త కుర్రాడు అదరగొట్టేశాడు. మౌళికి దీటుగా అతను నవ్వించాడు. వీళ్లిద్దరి పాత్రలు 'ప్రేమలు' చిత్రంలో హీరో.. తన ఫ్రెండును గుర్తు చేస్తాయి. ఒకప్పటి చైల్డ్ ఆర్టిస్టు నిఖిల్ అబ్బూరి పర్వాలేదు. అతడికి పెద్దగా స్కోప్ లేకపోయింది.

సాంకేతిక వర్గం: 'లిటిల్ హార్ట్స్'కు సింజిత్ ఎర్రమిల్లి మ్యూజిక్ పెద్ద అసెట్. పేలిపోయే పాటలు లేవు కానీ.. ట్రెండీ లిరిక్స్.. సరదాగా అనిపించే కంపోజిషన్ తో పాటలు సినిమాకు ప్లస్ అయ్యాయి. బీజీఎం కూడా హుషారుగా సాగింది. సూర్య బాలాజీ ఛాయాగ్రహణం కూడా ఓకే. నిర్మాణ విలువల్లో పరిమితులు తెరపై కనిపిస్తాయి. సినిమాలా కాక యూట్యూబ్ లో వచ్చే వెబ్ సిరీస్ ల లుక్ ఇందులో కనిపిస్తుంది. సినిమాను తక్కువ బడ్జెట్లో లాగించేశారు కానీ.. వినోదం వల్ల అది పెద్ద సమస్యగా అనిపించదు. సాయి మార్తాండ్ కు ఇది తొలి సినిమా అయినా.. ఎక్కడా తడబాటు కనిపించలేదు. ఈ తరం యువత ఎలాంటి వినోదం కోరుకుంటారో.. సోషల్ మీడియా ట్రెండ్స్ ఎలా ఉన్నాయో అతను ఔపాసన పట్టేసినట్లున్నాడు. మీమ్స్ బ్యాగ్రౌండ్ నుంచి వచ్చిన అనుభవాన్ని సినిమాలో చూపించాడు. పెద్దగా కథలేని.. కొత్తదనం కనిపించని సినిమాలో.. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేయడంతో పాటు ట్రెండీ డైలాగులు రాసి యువత కోరుకునే వినోదాన్ని అందించాడు.